ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ 17 నుండి 25వ తేదీ వరకు వైభవంగా జరుగ నున్నాయి. ఏప్రిల్ 16న సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల వరకు శాస్త్రోక్తంగా అంకురార్పణ నిర్వహించనున్నారు.

కవి సమ్మేళనం : శ్రీ కోదండరామస్వామి ఆలయం లో శ్రీరామనవమి పర్వదినం, శ్రీ పోతన జయంతిని పురస్కరించుకుని టీటీడీ హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ఏప్రిల్ 17, 18వ తేదీల్లో మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 5 గంటల వరకు కవి సమ్మేళనం నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఆలయ ప్రాంగణంలో ఏప్రిల్ 17వ తేదీ ప్రముఖ పండితులు శంకర్ భాగవతం ప్రాశస్త్యం, ఎం.నారాయణ రెడ్డి గజేంద్రుని ఆక్రందన, డా. సుమన మందోదరి హితబోధ, గోపాలకృష్ణ శాస్త్రి సీతా స్వయంవరం, శివ శంకర్ రుక్మిణి సందేశం, శివారెడ్డి ఒంటిమిట్ట రామాల యం ప్రాశస్త్యం అంశాలపై కవి సమ్మేళనం జరుగు తుంది. అదేవిధంగా ఏప్రిల్ 18వ తేదీ రాంప్రసాద్ రెడ్డి ఒంటిమిట్ట రామాలయం ప్రాశస్త్యం, వెంకటరమణ హనుమత్ సందేశం, నీలవేణి రంతి దేవుని చరిత్ర, వెంకటేశ్వర ఆచారి రామ లక్ష్మణుల సోదర ప్రేమ, మధుసూదన్ శ్రీకృష్ణ లీల, మల్లికార్జున రెడ్డి జానకి సం దేశం, నరసింహులు రామరాజ్యం జగన్నాథ్ సుందర కాండ అంశాలపై కవి సమ్మేళనం నిర్వహిస్తారు. శ్రీ కోదండరామస్వామి ఆలయ ప్రాంగ ణంలో వార్షిక బ్రహ్మోత్సవాలు సందర్భంగా ఏప్రిల్ 17 నుండి 25వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 10 నుండి రాత్రి 9 వరకు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.



విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

మంగళవారం 16, ఏప్రిల్ 2024 | 8 పేజీలు

కిరణ్‌కుమార్‌రెడ్డిని చిత్తుగా ఓడించండి

పాలకులు అభివృద్ధిని విస్మరించారు- అన్నమయ్య, పింఛా రైతులకు తీరని నష్టం: సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య

విశాలాంధ్ర - సుండుపల్లి : రాజంపేట అభివృద్ధిని పాలకులు విస్మరించారని, అన్నమయ్య ప్రాజెక్ట్ ,పింఛా ప్రాజెక్ట్,ల రైతులకు తీరని నష్టం జరిగిందని వారిని ఆదుకోవడంలో వైకాపా ప్రభుత్వం బిజెపి ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో 28 రాజకీయ పార్టీలు సిపిఐ సిపిఎం కాంగ్రెస్ పార్టీలో ఇండియా కూటమిగా ఏర్పడి పోటీ చేస్తున్నారన్నారు 75 సంవత్సరాల కాలంలో చాలామందిని చూసి ఉంటారని ఈ ప్రాంత సమస్యల పైన మాట్లాడిన కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిగా ఈ ప్రాంత వాసి బుక్కే విశ్వనాథ్ నాయక్ ను కంకి కొడవలి గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు కించ ప్రాజెక్టు కొట్టుకుపోయి మూడు సంవత్సరాలైనా పట్టించుకోకపోవడంతో సిపిఐ పాదయాత్ర,పోరాట ఫలితంగానే నిధులు మంజూరు అయ్యాయని అలాగే రాయచోటి సుండుపల్లె రెండు వరుసలు రోడ్డు,ఝరికోన ప్రాజెక్ట్ నిండుకుండలా ఉన్న ప్రయోజనం లేకుండా పోతుందని కుడి ఎడమ కాలువలకు నిధులు తెచ్చుకోలేకపోవడం దౌర్భాగ్యం అన్నారు అలాగే ఈ సంవత్సరాలు ముఖ్యమంత్రి గా ఉన్న మేడా మల్లికార్జున్ రెడ్డి 30 కోట్లు నిధులు తెచ్చుకోలేక రోళ్ళమడుగు మంచినీటి పథకం ద్వారా మండలానికి శాశ్వత మంచినీటి పథకాన్ని అర్ధాంతరంగా వదిలేశారు,వ్యాపారాలు కాంట్రాక్టర్లు ఇసుక మాఫియా, మద్యం, భూ దందాలు, భూ కబ్జాల పైన ఉండే శ్రద్ధ ప్రజల అభివృద్ధిపై లేదన్నారు. అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోతుందని తెలిసిన మనుషుల ప్రాణాలతో చెలగాటమాడి సుమారు 38 ఆవేదన వ్యక్తం చేశారు వారి ఇసుక వ్యాపారం కోసం టిప్పర్లు కోసం నష్టం వాటిల్లిన పట్టించుకోలేదన్నారు. అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్రెడ్డి 276 కిలోమీటర్లు రైల్వే లైన్ మంజూరు చేస్తే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం దాన్ని రద్దు చేసిందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 417 మండలాలలో ప్రభుత్వంలో ఉన్న అధికార పార్టీ ప్రతిపక్షంలో ఉన్న పార్టీలు పట్టించుకోలేదని అలాగే 12 జిల్లాలలో తుఫాన్ బాధితులను పట్టించుకోలేదని ఇలాంటి నాయకులను ఎన్నుకుంటారా లేక ప్రజల పక్షాన పోరాడే ఇండియా కూటమి బలపరిచిన సిపిఐ బలపరిచిన రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి బుక్కే విశ్వనాథ్ నాయక్ పిలిపిస్తారు మీరే నిర్ణయించుకోవాలని సుండుపల్లె మండల ప్రజలకు సూచించారు, అనంతరం సిపిఐ ఎమ్మెల్యే అభ్యర్థి బుక్కే విశ్వనాథ్ నాయక్ మాట్లాడుతూ ఒక్కసారి నన్ను ఆశీర్వదించండి అసెంబ్లీలో మన ప్రాంత సమస్యల పైన గళం విప్పి అభ్యర్థించారు మన ప్రాంత ఇంత పెద్ద మండలానికి అధికంగా ముస్లిం మైనారిటీలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల,ఉర్దూ కళాశాల, ప్రభుత్వ ఐటిఐ కళాశాల పాలిటెక్నిక్ కళాశాల,విద్యార్థులు నిరుద్యోగులు, ఉద్యోగాలు చేసుకోవాల్సి వస్తుందని అలాగే రైతులకు సాగునీటి కలలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పట్టించుకోని పాపాన పోలేదని ఇలాంటి పాలకులు మనకు అవసరమా అన్నారు, అనంతరం తాతయ్య మాట్లాడుతూ ఈ ప్రాంతానికి సంబంధం లేనటువంటి రాజకీయ నాయకులు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తూ కబ్జాలు బట్టలు కొండలు లేకుండా చేస్తూన్నారని అభివృద్ధి శూన్యం అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య,భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెం తాతయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్ నరసింహులు,జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబశివ కృష్ణప్ప శ్రీనివాసులు కోటేశ్వర రావు రంగారెడ్డి, సిపిఐ నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలింగ్ ప్రక్రియలో పిఓ, ఏపీఓలు, సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకం

కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: సాధారణ ఎన్నికల నేపథ్యం లో... పోలింగ్ ప్రక్రియలో పిఓ, ఏపీఓలు, సెక్టోరల్ అధికా రుల పాత్ర ఎంతో కీలకమని, కేటాయించిన విధులపై పూర్తి అవగాహన ఉండాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ పిఓలు, ఏపీఓలు, సెక్టార్ అధికారులను ఆదేశించారు. సోమవారం రాయచోటి డైట్ స్కూల్ నందు రాయచోటి శాసనసభ రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో రంగస్వామి ఆధ్వర్యంలో రాయచోటి నియోజకవర్గం పిఓలు, ఏపీఓలు, సెక్టోరల్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడు తూ... ఎన్నికల కోసం నియమించిన పిఓలు, ఏపీఓలు, సెక్టార్ అధికారులు, రూట్ ఆఫీసర్లు శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని, వారికి కేటాయించిన విధులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల నిర్వహణ లో శిక్షణా కార్యక్రమాలు

-5లో

రాష్ట్రంలో గంజాయి ఆకుకూరలా దొరుకుతోంది

టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మాధవి రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలో విచ్చలవిడిగా గంజాయి అమ్మకాలు ఆకుకూరల దొరుకుతున్నాయని యువత గంజాయి మహిళలపై అత్యాచారాలకు తెగబడుతున్నారని కడప నియోజక వర్గం టిడిపి అభ్యర్థి మాధవి రెడ్డి అన్నారు. సోమవారం తన సొంత కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఇటీవల గంజాయి మత్తులో మహి ళల పైన దాడి చేసిన వారిపై పోలీసులు ఇంతవరకు కొంతమందిని మాత్రమే అరెస్ట్ చేసి కీలకమైన వ్యక్తిని వదిలేసారు అన్నారు. గంజాయి అమ్మేవారి వద్ద గంజాయి ఎలా సేవించాలో వీడియోలు ఉన్నాయని పోలీసులు చూసి బిత్తర పోయారన్నారు. రంజాన్ మాసంలో మోచంపేటలో యువకుడు నమాజ్ చదువుకొని వెళ్తూ ఉంటే బ్లేడుతో దాడి చేసిన ఘటన చోటుచేసుకుందన్నారు. నగరంలో ఇలా విచ్చలవిడిగా గంజాయి దొరుకుతుంటే అధికార పార్టీ నాయకులు వారికి కొమ్ముకాస్తున్నారని మండిపడ్డారు కడపలో మహిళలు స్వేచ్ఛగా తిరగలేని స్థితిలో ఉన్నారని తెలిపారు. గడిచిన మూడు సంవత్సరాలుగా ఎదొచ్చిగా ఆకుకూరలు అమ్మినట్టు గంజాయిని అమ్ముతున్నారని తెలిపారు. ఇటీవల ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై గులకరాల దాడి జరిగిందని అందుకు డాక్టర్లు హడావిడి చేశారని కోడి కత్తి డ్రామా ముగియక ముందే గులకరాళ్ళ డ్రామా మొదలు పెట్టారని ప్రజలు తిప్పి కొట్టారు. ఇటువంటి ప్రయత్నాలు చేసి టిడిపికి అంటించేందుకు చూస్తున్నారని తెలిపారు. నిజంగా దాడి జరిగే ఉంటే పూర్తిగా పోలీసుల వైఫల్యంగా భావించవచ్చు అన్నారు. డిజిపిని సిపిలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. కోడి కత్తి కేసులో శీను అన్యాయంగా ఐదు సంవత్సరాలు జైల్లోనే గడపాల్సి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గోవర్ధన్ రెడ్డి, గంగవరం శేఖర్ రెడ్డి, తిరుమలేష్, శివారెడ్డి,గుర్రప్ప పాల్గొన్నారు.

వైసీపీ నుండి టిడిపిలోకి పలువురు చేరిక

విశాలాంధ్ర - మైదుకూరు : ఖాజీపేట మండలం మిడుతూరు గ్రామానికి చెందిన వెన్నపూస ఓబుల్ రెడ్డి, వెన్నపూస వెంకట రమణారెడ్డి, వీరారెడ్డి, ఓబుల్ రెడ్డి, నాగ సుబ్బారెడ్డి, రాజగోపాల్ రెడ్డి తదితరులు ముఖ్యఅతిథిగా పాల్గొన్న కడప పార్లమెంట్ తెదేపా అభ్యర్థి చదివిరాల భూపేష్ రెడ్డి, మైదుకూరు నియోజకవర్గం టిడిపి ఎంఎల్ఏ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగినది. పార్టీలో చేరిన వారందరికీ సముచిస్థానం కల్పిస్తానని అందరు నాకోసం కష్టపడి పని చేసి నన్ను ఎమ్మెల్యేగా గెలిపించే బాధ్యత మీ అందరిదని అలాగే మీకోసం నేను కూడా ఎప్పుడు అండగా ఉంటానని తెలి యజేశారు. తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి, జనసేన ఇన్ ఛార్జ్ మల్లోత్రాతో పాటు సీనియర్ తెదేపా జనసేన, బిజెపి నేతలు, పాల్గొన్నారు.

టీడీపీ విస్తృత ప్రచారం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాజుపాళెం మండలంలోని పర్లపాడు, రామచంద్రాపురం గ్రామాలలో మాజీ జడ్పీటీసీ తోట మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి, యువ నాయకులు నంద్యాల కొండారెడ్డిలు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా పర్లపాడులో ఏర్పాటు చేసిన సమావేశంలో వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ గ్రామాభివృద్ధే లక్ష్యంగా రానున్న టిడిపి ప్రభుత్వంలో కృషి చేసి రైతులకు మైలవరం కేసీ కాలువ ద్వారా సాగునీరు అందించి మండలంలోని అన్ని గ్రామాల రైతులను ఆదుకుంటామని అన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలోని సంక్షేమ పథకాల ద్వారా అన్ని వర్గాల వారిని ఆదుకుంటామని భరోసా కల్పించారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా భూపేష్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అమల, మాజీ సర్పంచ్ ఈశ్వరమ్మ, రామచంద్రారెడ్డి, చెమికెల పురుషోత్తంరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మెన్ వీఎస్ ముక్తియార్, మాజీ పట్టణ అధ్యక్షుడు ఈవి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అగ్నిమాపక వార్షికోత్సవాలు

విశాలాంధ్ర-బద్వేల్ : పట్టణంలోని అగ్నిమాపక వార్షికోత్సవాల సందర్భంగా రెండవ రోజు ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో అగ్నిమాపక ఇంచార్జ్ ఆఫీసర్ వెంకటసుబ్బయ్య నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ నెల 14వ తేదీ నుండి 20 తేది వరకు అగ్నిమాపక వార్షికోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అగ్ని ప్రమాదాల తీవ్రత తగ్గించడానికి అగ్ని భద్రత పరికరాల నిర్వహణ కీలకమని అన్నారు. చిన్నపిల్లలకు అగ్గిపెట్టెలు లైర్లు టపాకులు ఇతర మండే పదార్థాలు ఏవి అందుబాటులో ఉంచ వద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో లీడింగ్ ఫైర్ మాన్ సుధాకర్, హరికృష్ణ, డ్రైవర్ ఆపరేటింగ్ చెన్నయ్య, ఫైర్ మాన్ ప్రసాద్, గురయ్య, పుల్లయ్య, హెచ్ జి బాలయ్య, ఎఫ్ఎం ప్రతాప్ రెడ్డి ,రాజశేఖర్ రాజు తదుపరులు పాల్గొన్నారు.

నీటి సమస్యకు తక్షణమే పరిష్కారం

విశాలాంధ్ర-వీరబల్లి : మండలంలోని నీటి సమస్య ఉన్న గ్రామముల లో ఎండిఓ మరియు ఏ ఆర్డబ్ల్యూఎస్ సందర్శించ డం జరిగినది. వీరబల్లి గ్రామ పంచాయతీలోని ఈడిగ పల్లె నందు నీటి సమస్య అధికంగా ఉన్నందువలన గ్రామమునకు నీటిని సరఫరా చేయుటకు గ్రామంలోని రైతు బోరు బావి నీ అద్దెకు తీసుకొని నేటి సమస్యను పరిష్కరించడమైనది. మరియు సంఘం వార్ల పల్లె పంచాయతీ లోని పిచ్చి గుంట పల్లి గ్రామంలో నీటి ఎద్దడి ఎక్కువగా ఉన్నందువలన నీటి ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేయుటకు ప్రతిపాదనలు పై అధికారులకు పంపడం అయినది మరియు సానిపాయి గ్రామం నందు చేతిబోరును రిపేరు చేసి నీటి సమస్యను పరిష్కరించడం అయినది మరియు ఈడిగపల్లి స్కూల్ నందు హ్యాండ్ బోర్ మరమ్మతులు చేయడమైనది అదేవిదంగా మల్లి గ్రామం వడ్డిపల్లి ప్రజలకు త్రాగునీటిని అందించడం కొరకు స్థానికంగా ఇటుక బట్టీల వ్యాపారం చేసే వ్యక్తులు తన బట్టీలకు నీటిని వాడుకుంటూ ప్రజలకు నీటికొరతను సృష్టించారు ఇది గమనించిన సెక్రటరీ రామాంజినేయు లు ఎంపీడీఓ దృష్టికి తీసుకురాగా తక్షణమే స్పందించి ఎస్ఐ దృష్టికి తీసకపోయి అధికారుల సమన్వయము తొ నీటిసమస్యను పరిష్కరిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రామచంద్రారెడ్డి ఆర్డబ్ల్యూఎస్ ఏఈ కృష్ణయ్య పాల్గొన్నారు.

టిడిపితోనే సామాజిక న్యాయం

ఎంపీ,ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర - సుండుపల్లె : ఎన్డీఏ కూటమి తోనే సామాజిక న్యాయం జరుగు తుందని రాజం పేట పార్లమెంటు బిజెపి అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి, టిడిపి ఎమ్మెల్యే బాలసుబ్రమణ్యంలను అఖండ మెజారిటీతో గెలిపించాలని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు తెలిపారు. సోమవారం సుండుపల్లి మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారాన్ని ఆయన నిర్వహించారు. గడపకు వెళ్లి ఆప్యాయంగా ఓటర్లతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం మా అన్నకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ముఖ్యమంత్రిగా ఆంధ్ర రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు ఉంటేనే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రభుత్వంలో ఐదు సంవత్సరాల కాలంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదన్నారు. చిన్నగొల్లపల్లి మాజీ సర్పంచ్ పెంచలయ్య వైసీపీ నుండి టిడిపిలోకి చేరారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు కళ్లే రెడ్డప్ప,మండలం ప్రధాన కార్యదర్శి ప్రసాద్ రాజు, క్లస్టర్ ఇంచార్జ్ శివకుమార్ నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు చప్పిడి రమేష్ నాయుడు, మేకల మహబూబ్ బాషా, శివరామ్ నాయుడు, వెంకటేశ్వర్లు నాయుడు, వేములయ్య, సురేష్ నాయుడు, రైతు సంఘం నాయకుడు సుబ్బరామరాజు, జనసేన మహిళ నాయకురాలు రెడ్డి రాణి, రామ శ్రీనివాస్, భాజపా అసెంబ్లీ కన్వీనర్ రామా జగదీష్, వెంకటరామరాజు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యలు పరిష్కరించండి

మండల అధ్యక్షులు వీరానారాయణ రెడ్డి

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని గ్రామ పంచాయతీల వారీగా గ్రామాల్లోని ప్రజలకు త్రాగునీటి సమస్యలు పరిష్కరించే విధంగా అధికారులు దృష్టి పెట్టాలని, వేసవి ఉద్దేశించి త్రాగు నీటి సమస్యలు లేకుండా చూడాలని సూచించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథులుగా మండల అధ్యక్షులు వీరనారాయణ రెడ్డి, మండల అభివృద్ధి అధికారి శివ మల్లేశ్వరప్పలు కలిసి సమా వేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వీరనారా యణ రెడ్డి మాట్లాడుతూ 14సచివాలయం పరిధిలోని త్రాగునీటి సమస్యలు లేకుండా కార్యదర్శులు, సర్పం చులు దృష్టి పెట్టి పరిష్కరించే విధంగా చూడాలని అన్నారు. అధికారులు నిర్లక్ష దోరణి విడనాడాలని అన్నారు. అదేవిధంగా గ్రామాల్లో విద్యుత్ కోతలు లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులు ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని, ట్రాన్స్‌ఫార్మర్‌లు అందు బాటులో ఉంచుకొని కరెంట్ సమస్యలు లేకుండా చూడాలని వేసవిలో ప్రజలు ఇబ్బంది పడకుండా జాగ్రత్త తీసుకోవాలని అన్నారు. విద్యుత్ శాఖలో కొంతమంది అధికారులు కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌లకు రైతుల వద్ద నుండి అధికంగా డబ్బులు వసూలు చేసుకుంటు న్నారని 9500 నుండి 12000ట్రాన్స్ ఫారం ఖరీదు అయితే 40వేల రూపాయలను వసూలు చేస్తున్నారని పక్కా ఆధారాలతో రైతులు తమకు ఇచ్చారని త్వరలో బయటపెడతాఅన్నారు. త్వరలో బ్రహ్మంగారి ఆరాధన మహోత్సవాలె జరుగుతాయని ఎటువంటి సమస్యలు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. సమావేశానికి రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉండటంతో వారి కింది స్థాయి సిబ్బంది ఒక్కరూ మాత్రమే ఈ సమావేశానికి హాజరుకావడం బాధాకరంగా ఉందని అధికారులపై మండిపడ్డారు. సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యదర్శులు, అధికారులు గ్రామాలలో ఉన్న సమస్యలపై మాట్లాడాలని తెలిపారు. గొడ్లవీడు సర్పంచ్ త్రాగునీటి సమస్యపై బ్రహ్మంసాగర్ నీళ్లు పైప్‌లైన్ ద్వారా పిసిపల్లె వరకే వస్తున్నాయని గొడ్లవీడుకు వచ్చే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, వైకాపా నాయకులు మస్యం శంకర్ రెడ్డి, జోగయ్య తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే అన్ని వర్గాలకు ఆదరణ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : తెదేపాతోనే అన్ని వర్గాలకు ఆదరణ అంటూ సాగుతున్న ప్రచారం ఉత్సాహంగా జరుగు తోంది. అన్ని చోట్ల తెదేపాకు పూర్వవైభవం కనిపిస్తోంది. నాయకులు ప్రతి గ్రామానికి వెళ్లి సూపర్‌సిక్స్ పథకాలపై అవగాహన కల్పిస్తు న్నారు. ఈ సందర్భంగా పలువురు పసుపు కండువా కప్పుకుంటున్నారు. తెదేపాకు అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లని, మహిళాభివృద్ధికి చంద్రబాబు తీసుకున్న నిర్ణయాలు చిరస్మరణీయమని శ్రేణులు కొనియాడా రు. ప్రచారంలో దూసుకెళుతున్న ఆ పార్టీ నాయ కులు, కార్యకర్తలు తెదేపా ప్రభుత్వ ఏర్పాటు తో చేకూరు ప్రయోజ నాలపై అవగాహన కల్పిస్తు న్నారు. చంద్రన్నతోనే భవి ష్యత్ ఉంటుందని ఆయ నను తప్పక గెలిపించుకుం దా మని కోరుతున్నారు. కమలాపురం నియోజక వర్గం వీరపునాయునిపల్లె మండల పరిధిలోని పలు గ్రామా లో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి, ఆయన తనయుడు పుత్తా చైతన్యరెడ్డి విస్తృతంగా ప్రచారం చేశారు. వారి వెంట ఎన్డీఏ కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన పెంచుకోవాలి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : అగ్ని ప్రమాదాలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని అగ్నిమాపక ఫైర్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా సోమవారం లక్కిరెడ్డిపల్లిలోని పెట్రోల్ బంకు మూడు రోడ్ల కూడలిలో అగ్ని ప్రమాదల నివారణపై విన్యాసాలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా వంటగదిలో గ్యాస్ లీకై మంటలు ఏర్పడితే తీసుకోవలసిన జాగ్రత్తల గురించి విన్యాసాలు నిర్వహించారు. వేసవిలో ఎక్కువ అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని దీనిపైన ప్రజలు జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచిం చారు. ఏదైనా అగ్ని ప్రమాదాలు జరిగితే 101 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేయాల న్నారు. అనంతరం అగ్ని ప్రమాదాల నియం త్రించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

టీడీపీకి పూర్వ వైభవం

రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి సమక్షంలో పార్టీలో చేరిక

విశాలాంధ్ర-సిద్దవటం: సిద్దవటం మాజీ మార్కెట్ చైర్మన్ సయ్యద్ జవహర్ భాష (వైకాపా) పార్టీ వీడి సోమవారం రాజంపేట నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి సుగవాసి బాల సుబ్రహ్మణ్యం సమక్షంలో పార్టీ కండువా వేసుకున్నారు ఆయన వెంట సింగిల్ విండో డైరెక్టర్ సయ్యద్ ఖాజాపీర్ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక సంఘర్షణ సమితి కార్యదర్శి గోనెపల్లె సిద్దయ్య జిల్లా వికలాంగుల అధ్యక్షుడు బత్తిన వెంకటయ్య, మండల బీసీ సెల్ కార్యదర్శి అయ్యవారియ్య, ముస్లిం మైనారిటీ సోదరులు టైలర్ మస్తాన్, బాబ్జి కాకర్ల ప్రతాప్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి సుబ్బరామిరెడ్డి నర్సారెడ్డి లక్ష్మిరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి ఓబుల రెడ్డి తదితరులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ చైర్మన్ సయ్యద్ జవహర్ భాష మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి బాటలో నడవాలంటే నారా చంద్రబాబు నాయుడు కే సాధ్యమన్నారు.రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మళ్లీ తెలుగుదేశం పార్టీ రావాలని పార్టీ కోసం ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి సుబ్రమణ్యం గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జ్యోతి జగదీశ్వర్ రెడ్డి, మోహన్ రెడ్డి , మల్లు సంజీవరెడ్డి దశరథ నాయుడు , నరసింహారెడ్డి, బాలిరెడ్డి, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

వైసీపీ సర్పంచ్ టీడీపీలో చేరిక

విశాలాంధ్ర-కొండాపురం: మండలంలోని చామలూరు గ్రామానికి చెందిన వైసీపీ సర్పం చ్ రాఘవేంద్రా రెడ్డి సోమవారం తెలుగు దేశం పార్టీ కడప లోక్‌సభ అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి భూపేష్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఆయనతో పాటు గ్రామంలో 50కుటుంబాలు టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో చేరి కష్టపడ్డ ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు, గౌరవం ఉంటాయని వారికి అన్ని విధాల అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఎన్డీఏ కూటమిలో చేరేందుకు పెద్దఎత్తున ప్రజలు ఆసక్తి కనబరుస్తున్నారని దీనికి నిదర్శనం రాబోయే ఎన్నికలలో చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ప్రజలు కృతనిశ్చయంతో ఉన్నారని ఇదే విజయానికి సంకేతం అని పేర్కొన్నారు.

వైసీపీ నుండి టీడీపీలో చేరిన ఆచారి కాలని వాసులు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఆచారి కాలనీ వాసులు పొన్నపురెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, కుమ్మర శ్రీనివాసుల రెడ్డి, కోనేటి ఓబయ్య, రమణ, ద్వారకానాథ్ రెడ్డి, రామసుబ్బారెడ్డిలు నెహ్రూ రోడ్డులోని తెలుగు దేశం పార్టీ కార్యాలయం ఆవరణలో ఎమ్మెల్యే అభ్యర్థి వరదరాజుల రెడ్డి ఆధ్వర్యం లో వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి ఆయన పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. తన మీద నమ్మ కంతో పార్టీలో చేరిన వారికి అన్ని విధాల అండగా ఉంటానని ఆయన పేర్కొన్నారు.

అరటి పంట దగ్ధం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల మండలం ఇ కొత్తపల్లె గ్రామంలో ముచ్చుకుంట్ల ఓబులరెడ్డికి చెందిన అరటి పంట దగ్ధమైంది. ఈ అగ్ని ప్రమాదంలో 2.50ఎకరాలల్లో అరటిపంట పూర్తిగా కాలిపోయింది. అరటి సాగుకు ఉపయోగిం చిన డ్రిప్ పరికరాలు పూర్తిగా కాలిపోయా యి. సుమారు రూ. 4.60లక్షల ఆస్తి నష్టం సంభవించి ఉంటుందని సాగు రైతు ఓబులరెడ్డి అంచనా వేశారు. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించడంతో అగ్నిప్రమాదం సంభవించి ఉంటుందని ఆయన వెల్లడించారు. సాగు కోసం వేలాది రూపాయల పెట్టుబడి వినియోగించానని, పంటను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చానన్నారు. రెండు నెలల్లో దిగుబడి చేతికందే దశలో పంట అగ్నికి ఆహుతికా వడం ఎంతో బాధిస్తుందని ఆయన తెలిపా రు. ఉద్యాన అధికారులు స్పందించి అగ్నికి కాలిపోయిన అరటి పంటను పరిశీలించాల ని, అలాగే తమకు ప్రత్యామ్నాయ పంటను సాగు చేసుకోవడానికి ప్రభుత్వం పూర్తిస్థాయి లో పరిహారం అందివ్వాలని ఆయన కోరారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటేస్తేనే బంగారు భవిష్యత్తు:శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర- గాలివీడు: ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకుంటేనే రాష్ట్ర ప్రజలకు బంగారు భవిష్యత్తు ఉంటుందని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు.సోమవారం ఆయన గాలివీడు మండలం ఎగువ గొట్టివీడు ,గోరాన్ చెరువు గ్రామాల్లో ఇంటింట ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధి పథంలో పరుగులు పెట్టాలంటే మరొక్కమారు తనను ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి నాయకులు గడికోట సుదీప్ రెడ్డి,సింగల్ విండో అధ్యక్షుడు వేదమూర్తి రెడ్డి, మండల కన్వీనర్ మిట్టపల్లి యదుభూషణ్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆవుల నాగభూషణ్ రెడ్డి, మండల మైనార్టీ నాయకులు ఖాదర్ మొహిద్దీన్,సర్పంచ్ దీప్తి,వైకాపా నాయకులు బ్రహ్మానంద రెడ్డి,దాసరి చిన్నరెడ్డి,దాసరి మధుసూదన్ రెడ్డి, వెంకటాద్రి, తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తతతోనే అగ్నిప్రమాదాల నివారణ:ఫైర్ ఆఫీసర్

విశాలాంధ్ర- రైల్వే కోడూరు : ముందస్తు అప్రమత్తతతోనే అగ్నిప్రమాదాలను నివారించవచ్చుని ఫైర్ ఆఫీసర్ కె.విజయ్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఫైర్ ఆఫీసర్ మాట్లాడుతూ 80వ అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభమైన రెండవ రోజు సోమవారం అగ్నిమాపక కార్యాలయం వద్ద నుండి ర్యాలీగా బయలుదేరి పాత బస్టాండు, కొత్త బస్టాండ్, రైల్వేస్టేషన్ మొదలగు ప్రదేశాలలో కరపత్రాలను అందజేసి వారిలో చైతన్యం తీసుకువచ్చామన్నారు. అగ్ని ప్రమాదాలు జరిగితే మంటలు ఆర్పే విధానాన్ని అగ్నిమాపక సిబ్బంది క్షేత్రస్థాయిలో ప్రత్యక్షంగా చూపించామన్నారు. అగ్నిమాపక వారోత్సవాలు 14 నుండి 20 వరకు వారం రోజులపాటు జరుగుతాయన్నారు. ఫైర్ సిబ్బంది పి వెంకటసుబ్బయ్య, వి శేషయ్య(ఎల్ఎఫ్), బి నవీన్ కుమార్,డి ప్రదీప్ కుమార్ (డిఒ), వెంకటేష్ రాజు, వి సురేష్, ముని నాయక్(ఫైర్ మేన్) తదితరులు పాల్గొన్నారు.

శ్రీ శ్రీ హొలిస్టిక్ ఆసుపత్రిలో గుండె ఆపరేషన్లు విజయవంతం

గుండె ఆపరేషన్లు నిష్ణాతులు డాక్టర్ అశోకుమార్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఉమ్మడి కడప జిల్లాల్లో మొట్ట మొదటి సారిగా 500 పైగా గుండె ఆపరేషన్లు, బైపాస్ సర్జరీలు, ఓపెన్ హార్ట్ సర్జరీలు, కవాటాల మార్పిడి సర్జరీలు చిన్నపిల్లలకు సంబంధించిన గుండె లోపం రంధ్రాల ఆపరేషన్లు, వివిధ రకాలైన కీహోల్ గుండె ఆపరేషన్లు శ్రీశ్రీ హొలిస్టిక్ ఆసుపత్రిల్లో విజయవంతంగా నిర్వహించామని గుండె ఆపరేషన్ల నిష్ణాతులు డాక్టర్ అశోక్ కుమార్, డాక్టర్ నరేష్ కుమార్, నిమ్స్ డాక్టర్ ప్రమోద లు తెలిపారు. ఆదివారం క్రిస్టియన్ లైన్లోని శ్రీశ్రీ హొలిస్టిక్ ఆసుపత్రిలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప వాసులకు గుండె ఆపరేషన్ల కోసం హైదరాబాద్, చెన్నై మహానగరాలకు వెళ్లకుండా అక్కడి వైద్యానికి ధీటుగా 99శాతం విజయవంతతో ఆపరేషన్లు చేస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచితంగా ఆపరేషన్లు చేస్తున్నామని చెప్పారు. 6 సంవత్సరాలుగా ఆపరుషన్లు కొనసాగుతూ ఉన్నాయని పేర్కొన్నారు. అత్యాధునిక పరికరాలు అందుబాటులో ఉన్నాయన్నారు. గుండె ఆపరేషన్లు అవసరమైన వారు హొలిస్టిక్ ఆసుపత్రి సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం కేక్ కట్ చేశారు. సమావేశంలో ఎఒ శరత్ బాబు, మేనేజర్ హరినాధ్, నరేష్, మౌలాలి పాల్గొన్నారు.

వైసీపీ మాజీ కన్వీనర్ మనోహర్ రెడ్డి టిడిపిలో చేరిక

విశాలాంధ్ర-గుర్రంకొండ: మండలం వైఎస్ఆర్సిపి మాజీ కన్వీనర్ మనోహర్ రెడ్డి సోమవారం పీలేరు టిడిపి అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సమక్షంలో గుర్రంకొండ టిడిపి పార్టీ కార్యాలయంలో టిడిపి లో చేరారు. ఆయనతోపాటు రెడ్డి శేఖర్ రెడ్డి, నవీన్, సుధాకర్, పాలశేఖర్ భాస్కర్ రెడ్డి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ పార్టీ వదిలి టిడిపిలో చేరిన వారికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో గుర్రంకొండ మాజీ సర్పంచ్ నౌషాద్, అహ్మద్ మాజీ ఎంపీటీసీ ఏజ్ అహ్మద్, కెవిపల్లి టిడిపి నాయకులు రఘురాం రెడ్డి నక్క సతీష్, జగదీష్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

రాయలసీమ భవిష్యత్తు సీమ ప్రజల చేతుల్లోనే ఉంది:వంగవీటి రాధా

విశాలాంధ్ర-మదనపల్లి: రాయలసీమ ప్రాంతంలో ప్రజలు వెనుకబాటుతో అల్లాడుతున్నారని రాయలసీమలో ఉన్న నాయకులు వేలకోట్లకు అధిపతులుగా మారుతున్నారని వంగవీటి రాధా ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ భాష నిర్వహించిన బలిజల ఆత్మీయ సభలో తెలిపారు. ఈ సందర్భంగా వంగవీటి రాధా మాట్లాడుతూ బటన్ నొక్కుతున్నానని చెప్పుతున్న ముఖ్యమంత్రి వెనకనుంచి ఎంత నొక్కుతున్నారు ప్రజలకు తెలపాలని అంతేకాకుండా సంక్షేమ అభివృద్ధి అంటూ నిత్యం ప్రజలకు మభ్యపడుతున్న సీఎం జగన్మోహన్ రెడ్డి నిత్యావసర సరుకులపై ఐదు సంవత్సరాల నుంచి ఆకాశాన్ని అంటుతున్న పట్టించుకోలేదని ఒక్క సారి మహిళలు ఆలోచించాలన్నారు. జగన్ పై జరిగిన దాడి 2019లో జరిగిన కోడి కత్తి దాడి రెండు ఒకటేనని పోలీసు యంత్రాంగం మొత్తం సిఎం ఆధీనంలోనే ఉందని దాడి జరిగి రెండు రోజులవుతున్న ఇప్పటివరకు పోలీస్ యంత్రాంగం ప్రజలకు రాష్ట్ర ప్రజలకు దాడిపై ఒక మెసేజ్ కూడా ఇవ్వలేని స్థితిలో ఉందంటే దాడి ఉద్దేశ్యం ఏమిటో అర్థం అవుతుందన్నారు. ఎన్నికల కమిషనర్ తక్షణమే ఈ దాడిపై లోతైన విచారణ జరిపి ప్రజల ముందు దోషులను నిలబెట్టాలని కోరారు. టిడిపి మదనపల్లి అభ్యర్థి షాజహాన్ భాషకు ఒక అవకాశం కల్పించి మదనపల్లి అభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి అభ్యర్థి షాజహాన్ భాష మాట్లాడుతూ మదనపల్లి అభివృద్ధికి వైసిపి ప్రభుత్వం ఎంపీ మెదక్ రెడ్డి చేసింది శూన్యం అన్నారు. మదనపల్లిలో రోడ్లన్నీ గుంతల మయం అయ్యాయని అన్నారు. బలిజలకు వైసీపీ ప్రభుత్వం విగ్రహాలు తప్ప చేసిందేమీ లేదన్నారు. మన పార్టీ అధికారంలోకి రాగానే బలిజ కాపుల కోసం 1:30 స్థలము ఒకటన్నర కోటి రూపాయలతో కమ్యూనిటీ భవన నిర్మించి ఇస్తామన్నారు. ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే మదనపల్లి జిల్లాగా ప్రకటించి మదనపల్లె ప్రజల ఆనంద ఉత్సవాలను కోరుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బలిజ కాపు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆంజనేయులు మాట్లాడుతూ సీమలో బలిజలు పౌరుషాన్ని చూపాల్సిన తరుణం ఆసన్నమైందన్నారు. రాయలసీమలో ఒక సీటు కూడా బయలుదేరా కేటాయించకుండా వైకాపా ఏ మొహం పెట్టుకొని బలిజను ఓట్లు అడుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం నాయకులు శ్రీరామ రామాంజనేయులు మాట్లాడుతూ దోపిడీని కొత్త మార్గాలు అన్వేషించడం వైకాపానేతలు ఆరితేరిపోయారని అన్నారు వేల కోట్లు కొల్లగొట్టి మిగతా మార్గాల్లో ఇతరులను అంచివేరని చూస్తున్నారని ఆరోపించారు. మన బిడ్డల భవిష్యత్తు కోసం ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కోట అభ్యర్థులు మదనపల్లి షాజహాన్ బాషా రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని కు ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ చినబాబు నాదెండ్ల విద్యాసాగర్ నాదేండ్ల శివన్న సంఘం హరి సంఘం శ్రీనివాసులుమాజీ సర్పంచ్ మోహన్ గిరీష్ రాయల్ పూల మురళి మహర్షి పోలీసు వారు సురేంద్ర ఆర్ఆర్ జ్యువెలర్స్ హరిహరన్ శివరాం రాయల్ రత్నమ్మఈ కార్యక్రమంలో జనసేన టిడిపి బిజెపి నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

తిరువెంగళాపురంలో వైసిపి పార్టీకి షాక్

విశాలాంధ్ర-అట్లూరు : బద్వేల్ మండలం తిరువెంగళపురం గ్రామంలో వైసీపీ పార్టీ నుండి టిడిపిలోకి ప్రముఖ గుడ్డల వ్యాపారి పోలిచర్ల గురునాథం డీసీఎంఎస్ మాజీ చైర్మన్ పోలిచెర్ల వెంకటసుబ్బయ్య, రామయ్య, లక్ష్మయ్య, బిజి వేముల సుబ్బారెడ్డి, శేఖర్ రెడ్డి, శేఖర్, నారాయణ, అలాగే బద్వేల్ మున్సిపాలిటీ 152 బూతు నెంబర్ గుంతపల్లి గ్రామం నుంచి వైసీపీ పార్టీ నుండి టిడిపిలోకి సుబ్బ రామయ్య నాయుడు, శేషయ్య నాయుడు, శివరాం నాయుడు భాస్కర్ నాయుడుల ఆధ్వర్యంలో పలు కుటుంబాలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ యువనేత రితీష్ కుమార్ రెడ్డి సమక్షంలో వైయస్సార్ పార్టీని వీడి టిడిపి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మొత్తంగా 100 కుటుంబాలు వైసీపీ పార్టీ నుండి టిడిపిలోకి చేరారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ యువ నాయకుడు రితీష్ రెడ్డి పోరాట పటిమకు ఆకర్షితులై పార్టీలో చేరినట్టు తెలిపారు. పార్టీలో చేరిన వారికి ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని యువ నాయకుడు రితీష్‌రెడ్డి మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ మండల పార్టీ అధ్యక్షులు టీవీఎస్ రవి, మాజీ జెడ్పిటిసి భూపాల్ రెడ్డి, కళాశాల ఏవో సుధాకర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, కెవి సుబ్బారెడ్డి వెంకటసుబ్బారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి రాజారెడ్డి రామసుబ్బారెడ్డి ఎల్లారెడ్డి బయన్న, ఊట్ల సుబ్బరామయ్య తదితరులు పాల్గొన్నారు.

నీచరాజకీయాలకు కేరాఫ్ చంద్రబాబు

వైయస్సార్సీపి రాష్ట్ర అధికార ప్రతినిధి రమేష్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నీచ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్‌గా చంద్రబాబు మారిపోయాడని వైఎస్సార్ కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి రమేష్ కుమార్ రెడ్డి అన్నారు. కడప నగరంలోని వైఎస్ఆర్సిపి జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ వ్యవస్థలను తనకు ఎలా కావాలంటే అలా అనుకూలంగా మార్చుకుంటాడన్నారు. లక్ష్మీ పార్వతిని అడ్డు పెట్టుకుని టీడీపీని కబ్జా చేసాడన్నారు.ఎన్నికలు వచ్చిన ప్రతి సారి కూటముల తో వేంపరలాడం తప్పా ఆయన కు ఒంటరిగా పోటీ చెయ్యాలన ఆలోచన ఉండదాన్నారు. వాస్తవాలు పక్కదారి పట్టించి దుష్ప్రచారం ప్రజల్లోకి తీసుకుని పోయారన్నారు.వివేకా హత్యకేసును చంద్రబాబు రాజకీయాల కోసం వాడుకుంటున్నరన్నారు. వైఎస్ కుటుంబాన్ని టార్గెట్ చేస్తూ చంద్రబాబు చేస్తున్న రాజకీయాల్లో బలి అయ్యారన్నారు. రాజకీయ పోరాటం చేసేందుకు షర్మిల వచ్చారా, లేక వ్యక్తిగత ప్రయోజనాల కోసం వచ్చారో స్పష్టం చేయాలన్నారు. చంద్రబాబు కు ఓటమి భయం పట్టుకుంది, అందుకే అయన ఏదోదో మాట్లాడుతున్నారన్నారు. ఎమ్మెల్సీగా వివేకాను ఓడించేందుకు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాడన్నారు. ప్రజాస్వామ్య దేశంలో చంద్రబాబు విలువలులేని రాజకీయాలు చేసాడన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ సురేష్ బాబు, డాక్టర్ చైతన్య రెడ్డిలు పాల్గొన్నారు.

టీడీపీ పాలనలోనే గ్రామాల అభివృద్ధి

టీడీపీ అభ్యర్థి పుత్తా చైతన్యరెడ్డి

విశాలాంధ్ర-చెన్నూరు : తెలుగుదేశం పాలనలోనే రాష్ట్రంలోని ప్రతి గ్రామం అభివృద్ధి చెందిందని టీడీపీ అభ్యర్థి పుత్తా కృష్ణచైతన్యరెడ్డి అన్నారు. మండలంలోని శివాలపల్లె, కొక్కిరాయపల్లె గ్రామాలలో సోమవారం బాబుతోనే భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ అభ్యర్థి ఇంటింటా తిరుగుతూ గత టీడీపీ పాలనలో ప్రతి గ్రామం ప్రతి ఇళ్లు ఎలా అభివృద్ధి చెందింది ఎలాంటి సంక్షేమ పథకాలు అందాయి, ఎంత సంతోషంగా ఉన్నారన్న విషయాలు వివరించారు. ప్రతి గ్రామానికి తాగునీరు, మంచిరోడ్లు, పల్లెలను కలిపేందుకు జన్మభూమిరోడ్డి, డిజిటల్ లైట్లు, మురుగుకాలువల నిర్మాణం ఇలా చెప్పుకుంటూ పోతే అభివృద్ధి పనులు కోకొల్లలు కోట్లాదిరూపాయలతో జరిగాయన్నారు. పైగా చదువుకున్న నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతితో పాటు పల్లెల నుండి పట్టణాలకు వెళితే అన్న క్యాంటీన్లతో మంచి భోజనం తినేవారని, పండుగల సమయంలో రంజాన్, క్రిస్మస్ తోఫాలతో పాటు సంక్రాంతి కానుకలు అందుకున్నారన్నారు. ఏ గ్రామమైనా అభివృద్ధి చెందాలంటే అందుకే తెలుగు దేశం పార్టీని గెలిపించాలని ప్రతి ఇంటి నుండి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని రాష్ట్రంలో చంద్రన్న పాలన తీసుకురావాలని ఆయన అభ్యర్థించారు. ఆయన వెంట యువనేత పుత్తా లక్ష్మీరెడ్డి, మండల కన్వీనర్ కల్లూరి విజ యభాస్కర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శివారెడ్డి, చెన్నూరు మాజీ సర్పంచ్ పొట్టిపాటి ప్రతాప్‌రెడ్డి, బలిజ సంఘం నేత ఆకుల ప్రసాద్ బాబు, కుంచం రామకృష్ణారెడ్డి, పర్వత రెడ్డి, లక్ష్మీకర్‌రెడ్డి, సుంకేసుల శ్రీనివాసులు, రామ చంద్రారెడ్డి, గొర్రెపాటి లక్ష్మీరెడ్డి, సిరంగి ప్రసాద్, వల్లూరు అయ్యవారు, వల్లూరు శివ, వల్లూరు జయ రాజ్, కిట్టు నరసింహులు, కొక్కరాయపల్లె సుధాకర్‌రెడ్డి, సర్పంచ్ సూరి, మల్లికార్జునరెడ్డి, జడ లక్ష్మీనారాయణ, ఆవుల పవన్‌కుమార్‌రెడ్డి, చెన్నయ్య, ఆకుల చలపతి, కార్యకర్తలు, ప్రజలు ఆయన వెంట పాల్గొన్నారు.

టీడీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి వరదరాజుల రెడ్డిని, ఎంపీ అభ్యర్థిగా భూపేష్ రెడ్డిని గెలిపించాలని వరదరాజుల రెడ్డి సోదరుడు, మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి, కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డిలు పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వారు సోములవారిపల్లె పంచాయతీలోని 2,3,4 వార్డుల నందు ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలోని పథకాలను వివరించారు. తెలుగుదేశం పార్టీ అధికారం లోకి వస్తే ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితం, మహిళల కు నెలకు 1500, బస్సులో మహిళలకు ఉచిత ప్రయా ణం, నిరుద్యోగ భృతి నెలకు రూ.3వేలు, రైతులకు ఏడాదికి రూ.20వేలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రొద్దుటూరు అభివృద్ధి పెద్దాయన వరదరాజు ల రెడ్డితోనే సాధ్యం అని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ వెల్లాల భాస్కర్, మున్సిపల్ కౌన్సిలర్లు వంగనూరు మురళీధర్ రెడ్డి,మహమ్మద్‌గౌస్, మునీర్, సోముల వారిపల్లె మాజీసర్పంచ్ సాంబశివుడు పాల్గొన్నారు.

చంద్రబాబుతో రాష్ట్రాభివద్ధి సాధ్యం: బిటెక్ రవి

విశాలాంధ్ర-లింగాల: సంక్షేమంతో పాటు రాష్ట్రాభివృద్ధి మాజీ సీఎం చంద్రబాబుతోనే సాధ్యమని పులివెందుల అసెంబ్లీ టిడిపి అభ్యర్థి బిటెక్ రవి అన్నారు. లింగాలలో సోమవారం ఆయన సతీమణి లతారెడ్డితో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిటెక్ రవి మాట్లాడుతూ ఎంతో అనుభజ్ఞుడైన చంద్రబాబునాయుడిని రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఎన్ను కుంటే ప్రజలకు సంక్షేమం అందిస్తూనే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం జరుగుతుందని పేర్కొన్నారు. పులివెందుల అసెంబ్లీ అభ్యర్థిగా తనను కడప లోక్ సభ టిడిపి అభ్యర్థి భూపేష్‌రెడ్డిని మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తిచేశారు. ఈ ఎన్నికల ప్రచారంలో టిడిపి నాయకులు దేవిరెడ్డి సంజీవ రెడ్డి, మండల కన్వీనర్ విశ్వనాథరెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధి చంద్రబాబు నాయుడుకే సాధ్యం

విశాలాంధ్ర- అట్లూరు : మండలంలోని కుంభగిరి పంచాయతీలో ఎస్ వెంకటాపురంలోని దళిత కాలనీలైన రంగంపల్లి, ఎగువపల్లి, గంగానగర్ కాలనీలో సోమవారం మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఆశీస్సులు రితీష్ రెడ్డి నాయకత్వంలో కూటమి అభ్యర్థి బొజ్జారోశన్నను గెలిపించవలసిందిగా ఇంటింటికి తిరిగి పథకాలు వివరిస్తూ కమలం గుర్తుకు ఓటు వేసి వేయించి అత్యధికమైన మెజార్టీతో బొజ్జ రోశన్నని, కడప పార్లమెంట్ అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్ రెడ్డికి సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. సోమవారం కుంభగిరి పంచాయతీలో ఎంపీపీ ఇంచార్జి పోతిరెడ్డి రెడ్డయ్య, లక్కిరెడ్డి నారాయణ రెడ్డి, పాలకొండు రాజిరెడ్డి, పాలకొండు రాజశేఖర్ రెడ్డి, బద్వేల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకి ఋషికేశవ, పోతపి నరసింహ, పాలకొండు తిరుపాల్ రెడ్డి, పాత అట్లూరు ఈశ్వర్ రెడ్డి, నాగిరెడ్డి సాంబశివ రెడ్డి, నరికె నరసింహ, మన్నూరు నరసింహ, యూత్ లీడర్ బాలకృష్ణ, బసిరెడ్డి ఓబులరెడ్డి, పాలకొండు చిన్నకృష్ణ రెడ్డి, మద్దూరు చిన్నయ్య, లక్కిరెడ్డి సుబ్బారెడ్డి, రొండా శివారెడ్డి, రొండా శ్రీనివాసులు రెడ్డి, పెద్దేటి సాంబశివ మూర్తి, కాసల అయ్యావారయ్య, మల్లెం కొండయ్య, టిడిపి, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, బూత్ లెవెల్ ఏజెంట్స్, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సమక్షంలో పలు కుటుంబాలు వైసీపీలో చేరిక

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని నేలటూరు పంచాయతీ పరిధిలోని టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ వివేకానంద రెడ్డి, రాష్ట్ర బీసీ సంఘం చైర్మెన్ శివరామరాజు, రామయ్య, మస్తాన్ వలితో పాటు సుమారు 300 కుటుం బాలు, రేకులకుంట పంచాయతీ నుండి కొన్ని కుటుంబాలు ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి, నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని కులాల వారిగా ప్రతి ఇంటికి సంక్షేమ పధకాలు అందించిన ఘనత వైకాపా పార్టీదే అని, మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్ రెడ్డిని అధికారంలోకి తీసుకురావాలని అన్నారు. తమకు ఏ గ్రామానికి వెల్లిన ప్రజలు నీరాజనం పలుకుతున్నారని తెలిపారు. అందులో భాగంగానే నేలటూరు, రేకులకుంట పంచాయతీలలోని కొన్ని గ్రామాల నుండి ప్రజలు వైకాపా చేరుతున్నారని, తన గెలుపుకోసం అందరు కృషి చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ సంధర్బంగా నియోజకవర్గ సమన్వయకర్త, ఎమ్మెల్యే తనయుడు శెట్టిపల్లె నాగిరెడ్డి మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు ప్రతి కుటుంబానికి 70వేల నుండి రెండు లక్షల వరకు ఆదాయం చేకూరేలాగా వారి ఖాతాలో బటన్ నొక్కి అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డిది అన్నారు. ఇలాంటి సంక్షేమ పథకాలతో పాటు మరెన్నో మరెన్నో అమలు జరగాలంటే రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థి రఘురామిరెడ్డిని, ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్ రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ పంచాయతీకి సంక్షేమ పథకాలు గ్రామాలల్లోకే అధికారులు వస్తారని తెలిపారు. ఈ పంచాయతీకి సంక్షేమ పథకం కొరకు 1400కోట్ల 44లక్షలు ఖర్చు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రామగోవిందారెడ్డి, ఎంపీపీ వీరనారాయణ రెడ్డి, మండల వైసీపీ అధ్యక్షులు మేకల రత్నకుమార్‌యాదవ్, సహకార సంఘం చైర్మెన్ సుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, జిల్లా వక్ఫ్‌బోర్డ్ చైర్మెన్ మదీన దస్తగిరి, చాపాడు ఎంపీపీ లక్షుమయ్య, దువ్వూరు ఎంపీపీ జయచంద్రారెడ్డితో వివిధ పంచాయతీలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

కేంద్ర బలగాలతో పోలీసు కవాతు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : రానున్న పార్లమెం ట్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందుస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని సీఐ చిరంజీవి పేర్కొన్నారు. గ్రామంలో ఎన్నికల సందర్భంగా ఎలాంటి ఘర్షణలు జరగకుండా గట్టి చర్యలు చేపడుతున్నామన్నారు. అందులో భాగంగా పోరుమామిళ్ల పోలీస్ స్టేషన్‌కు వచ్చిన కేంద్ర బలగాలతో సమస్యలు ఉన్న గ్రామాల్లో పోలీస్ కవాతు నిర్వహిస్తున్నామ న్నారు. సోమవారం ఉదయం మండలంలోని అక్కల్‌రెడ్డి పల్లె, కవలకుంట్ల, టేకురుపేట గ్రామంలో కేంద్ర బలగాలు తో పోలీస్ కవాతు నిర్వహించారు. అలాగే పోరుమామిళ్ల పట్టణంలో కూడా పోలీసు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ చిరంజీవి, ఎస్ఐ మల్లికార్జున్‌రెడ్డి మాట్లాడు తూ ఈ ఎన్నికలు ఎంతో ప్రశాంతంగా నిర్వహించుకోవా లన్నారు. ఎలాంటి అవాంఛ నీయ సంఘటన జరగకుండా పోలీసులు తమ విధులు నిర్వహిస్తు న్నారని అన్నారు. అలాగే ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలన్నారు. గుంపులు గుంపులుగా ఉండి చర్చలు పెట్టడం ద్వారా ఘర్షణలకు అవకాశం ఉంటుందన్నారు. ఓటు వేసిన తర్వాత ప్రతి ఒక్కరు వారి ఇంటికి వెళ్లిపోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల పోలీసులు రవితేజ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

బీరంలో ఆకట్టుకున్న ప్రపంచ కళా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - చెన్నూరు: బీరం శ్రీధర్ రెడ్డి అంతర్జా తీయ పాఠశాల నందు ప్రపంచ కళా దినోత్సవాన్ని పురస్క రించుకొని ఏప్రిల్ 15 వ తేదీన ఆర్ట్ ఫెయిర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ సుబ్బా రెడ్డి, చైర్ప ర్సన్ సరస్వతమ్మ, డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్ పాల్గొ న్నారు. మరియు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యోగివేమన యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్, హెడ్ ఆఫ్ ద డిపార్ట్మెంట్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ డాక్టర్ కె. మృత్యుంజయ రావు, గ్రూప్-1 ఆఫీసర్ బీరం శ్రీకాంత్ రెడ్డి విచ్చేశారు. మొదటగా కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సృజనాత్మకతతో కూడిన వివిధ రకాల కళాకృతులను, అందమైన చిత్రాలను, విభిన్న సంస్కృతులకు చెందిన అపురూప కళాఖండాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సుబ్బారెడ్డి మాట్లాడుతూ, కళ అనగా కుంచెతో కన్నీటిని తెప్పించగలదు, సమాజాన్ని మెప్పించ గలదు. సందేశాన్ని అందించగలదు, హృదయాన్ని కదిలించ గలదు. అటువంటి కళల యొక్క గొప్పతనాన్ని వివరిస్తూ ప్రతి సంవత్సరం సంవత్సరం సోమవారం ప్రపంచ కళా దినోత్సవంగా జరుపుకుంటామని విద్యార్థులకు తెలియజేశా రు. డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రపంచ కళ దినోత్సవం మన జీవితంలో కళ యొక్క ప్రాముఖ్యతను ప్రపంచవ్యాప్తంగా సృజనాత్మకత మరియు సాంస్కృతిక అవగాహనను పెంపొందిస్తుందని,ఇది వివిధ కళాత్మక మాధ్యమాల ద్వారా మానవ కల్పన మరియు భావోద్వేగాల యొక్క విభిన్న వ్యక్తీకరణలను గౌరవించే రోజు అని తెలియ జేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీకాంత్ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రపంచ కళా దినోత్సవం యొక్క ప్రాము ఖ్యతను విద్యార్థులకు వివరిస్తూ సృజనాత్మకతపై ప్రపంచవ్యాప్తం గా అవగాహన కల్పించడం కోసం ప్రపంచ కళల అసోసియే షన్ ఈ దినోత్సవాన్ని నిర్ణయించి కళా రంగానికి, కళాకా రులకు తోడ్పాటును అందిస్తుందని, కళలు మానసి క ఆనందానికి, అభివ్యక్తి కి, మరియు మనలో ఉన్న నైపుణ్యా లని మెరుగుపరుచు కోవడానికి ఉపయోగపడ తాయని తెలియజేశారు. అలాగే డాక్టర్ కె.మృత్యుంజయ రావు మాట్లాడుతూ ప్రస్తుత సమా జంలో పలు రకాల విద్యా కోర్సులకు లభిస్తునటువంటి ఆదరణ కళా రంగానికి దొరకడం లేదని, కానీ కళా రంగంలో నైపుణ్యత కనపరిచి విద్యార్థులు తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవచ్చు అని ఆయన తెలియ జేశారు. కళల యొక్క ప్రాముఖ్య తను వెల్లడిస్తూ కళలు అనేవి మన సంస్కృతి సాంప్రదా యాలకి నిదర్శనం అని వాటిని మన భవిష్యత్తు తరాలకి అందించడం మన బాధ్యత అని అలాగే కళాకారుల యొక్క గొప్పతనాన్ని వివరించి, వారికి తగిన ప్రోత్సాహం అందించి తమ కళల నైపుణ్యాన్ని పెంపొందిం చుకోవడానికి తగిన అవకాశాలను కల్పించా లని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమం లో ప్రదర్శించినటు వంటి కళా రీతులు అందరిని బాగా ఆకట్టుకున్నాయి. విద్యార్థులు కళల పట్ల మక్కువ పెంచుకొని, వాటిపై ఆసక్తి కనపరచాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపల్ శ్వేత, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

అరుదైన వ్యక్తిత్వం గల నాయకుడు శివానందరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: అరుదైన వ్యక్తిత్వం గల నాయకుడు మాజీ శాసన సభ్యుడు, కళాశాలల యాజమాని కందుల శివానంద రెడ్డినని ఐటిఐ ప్రిన్సిపాల్ ప్రసాద్ రావు అన్నారు. సోమవారం స్థానిక ఐటిఐలో కందుల శివానందరెడ్డి 75వ పుట్టిన రోజు సందర్భంగా ఆయన చిత్రపటానికి ప్రిన్సిపాల్ ప్రసాద్ రావు ఘనంగా నివాళులర్పిం చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడు తూ సంఘ సేవాకు కందుల శివానందరెడ్డి అంకితం అయినట్లు చెప్పారు. ఎన్నో విద్యా సంస్థలు స్థాపించి ఎంతో మందికి విద్యా బోధన కల్పించిన మహనీయుడు అన్నారు. అలాగే సాంకేతిక కళాశాలలను ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించినట్లు చెప్పారు. అలాంటి వ్యక్తి మన మధ్యలో లేక పోవడం బాధకరమన్నారు. కడప చరిత్రలో గుర్తించుకోవాల్సి న నాయకుడు కందుల శివానందరెడ్డి అన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

విశాలాంధ్ర-వేంపల్లె: పులివెందుల నియో జక వర్గం వేంపల్లి పంచాయతీ పరిధిలో సోమవారం అగ్ని ప్రమాదాల నివారణ పై ప్రజలకు అవగాహ న కల్పించా రు. ఆమెర కు కరపత్రాలను అగ్నిమాపక సిబ్బంది పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహిం చిన నీటి విన్యాసా లు ఆకట్టుకు న్నాయి. అగ్ని ప్రమాదాలు సంభవించిన పుడు తీసు కోవాల్సిన జాగ్ర త్తలను ప్రజల కు వివరిం చారు. కార్యక్ర మంలో వేంపల్లె అగ్నిమాపక కేంద్రం ఇం చార్జ్ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి, పాల్గొన్నారు.

తాగునీటి సమస్య లేకుండా చూడాలి

విశాలాంధ్ర-లింగాల: వేసవిలో ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చూడాలని ఎంపీపీ రమాదేవి అన్నారు. లింగాల మండల పరిషత్ కార్యాలయంలో సోమవా రం ఎంపీడీవో తేజోష్ఠ ఆధ్వర్యంలో నిర్వ హించిన మండల సర్వసభ్య సమావేశానికి ఆమె అధ్యక్షత వహించారు. ఈ సందర్భం గా ఎంపీపీ మాట్లాడుతూ ఎండలు మండు తున్నాయని, ప్రజలకు తాగునీటి సమస్య ఎదురుకాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకో వాలని ఆమె అధికారులకు సూచిం చారు.

వైసీపీ నాయకుల ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : మండలంలోని ధమలపల్లె పంచాయతీ మార్గాపురం, హరిజనవాడలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి, ఆప్కాబ్ డైరెక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, మండల ఉపాధ్యక్షులు చెన్ను రాజ శేఖర్, ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, ఎల్లారెడ్డి, సీతారాం రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె బాబు, లక్కినేని ఓబయ్య, మునిరెడ్డి, రాళ్లపల్లి నరసింహులు, వెంకట్ రెడ్డి, చిన్న గుర్రప్ప, విద్యా కమిటీ ప్రెసిడెం ట్ రామిరెడ్డి, కృష్ణారెడ్డి, సర్పంచ్ జనార్దన్ రెడ్డి, దేశాయ్, మార్గారెడ్డి, పాల్గొన్నారు.

దస్తగిరి స్టేట్మెంట్ తప్ప మా మీద ఒక్క ఆధారం లేదు

దేవిరెడ్డి శంకర్ రెడ్డి కుమారుడు డా. చైతన్య

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : దస్తగిరి ఇచ్చిన స్టేట్మెంట్ తప్ప మా మీద ఒక్క ఆధారం కూడా లేదని దేవి రెడ్డి శంకర్ రెడ్డి కుమారుడు డాక్టర్ చైతన్య అన్నారు . సోమవారం వైయస్సార్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత నెల రోజులుగా మా మీద అవినాష్ రెడ్డి మీద ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. మాపై మర్డర్ జరిగిన రోజు నుంచి కుట్రలు జరుగుతున్నాయని తెలిపారు. గూగుల్ టేకౌట్ లో కూడా ఆధారం లేదన్నారు. సునీత ,షర్మిల, ఇద్దరు దస్తగిరి ఆరోపణలు కొనసాగిస్తూ వస్తున్నారని తెలిపారు. దస్తగిరి అప్రూవర్ గా మారడానికి పెద్ద కుట్ర జరిగిందని తెలిపారు. దస్తగిరి యాంటిసిప్రేట్ బెయిల్ కు సిబిఐ అడ్డు చెప్పలేదనరు. అంతే కాకుండా సునీత కూడా దస్తగిరి బెయిల్ కు అడ్డు చెప్పలేదన్నా రు. దస్తగిరి స్టేట్మెంట్ లో అపద్దాలు ఉన్నాయన్నారు. సిబిఐ ఆధారాలకు దస్తగిరి స్టేట్మెంట్ కు చాలా తేడాలు ఉన్నాయని తెలిపారు. చార్జీషీట్ పై సునీత ఎందుకు ఫిర్యాదు చేయలేదు. అని ప్రశ్నించారు హత్య తర్వాత వివేకా ను దగ్గరగా ఉన్న వాళ్ళే చంపారు అని చంద్రబాబు చెప్పాడు అని గుర్తు చేశారు. ఎర్ర గంగిరెడ్డి ఘటనా స్థలంలో ఉన్నట్లు ఆధారాలు లేవన్నారు. ఎటువంటి ఆధారాలు లేకుండా సునీత ఆరోపణలు చేస్తున్నారు అని తెలిపారు. సిబిఐ అధికారులు తమ విచారణలో చేసిన తప్పులు ఒప్పుకొని నిర్దోషులను విడుదల చేయాలని ఆయన కోరారు.

60 కుటుంబాలు వైసీపీలో చేరిక

విశాలాంధ్ర-సిద్ధవటం: మండలంలోని ఎస్. రాజంపేట గ్రామానికి చెందిన 60 కుటుంబాలు సోమవారం అకేపాటి సాయి భరత్ రెడ్డి సముక్షంలో వైసీపీ లో చేరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఎస్. రాజంపేట గ్రామానికి చెందిన వైట్, జంగిటి గంగాధర్, భవనాశి క్రిష్ణ, అంజలి మునెయ్య, భవనాశి సహదేవ్, అఖిల్, షేక్ నాగూర్ బాషా, భవనాశి గణేష్, భవనాశి గంగులయ్యలను ఆయన వైసీపీ పార్టీ కండువాలు వేసి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కార్యదర్శి ఏకుల రాజేశ్వరి రెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు శ్రీకాంత్ రెడ్డి, ఉప మండల అధ్యక్షులు నారపురెడ్డి శ్రీనివాసులరెడ్డి, మండల కన్వీనర్ నీలకంఠారెడ్డి, వావిళ్ల శ్రీనివాసులు రెడ్డి, వల్లి చాన్, ఎంపీటీసీలు చంద్రశేఖర్ రెడ్డి, దేరంగుల శివయ్య, వైసీపీ నాయకులు కె.వి సుబ్బయ్య, గోపాల స్వామి, జ్యోతి లక్ష్మీరెడ్డి, జ్యోతి శివకుమార్ రెడ్డి, పిన్నపురెడ్డి రవిశంకర్ రెడ్డి, బోవిళ్ల శివశంకర్ రెడ్డి, కృష్ణ చైతన్య, కుప్పం సుబ్బారెడ్డి, మాచనూరు సుబ్బారెడ్డి, నిమ్మకాయల ప్రసాద్ రెడ్డి, రావుల సుబ్బారెడ్డి, మేకల క్రిష్ణా రెడ్డి, మేకల చంద్ర ఓబుల్ రెడ్డి, ముసలి శ్రీనివాసులు రెడ్డి, ముసలి చంద్ర ఓబుల్ రెడ్డి, అయ్యవారు నాయుడు, వంతాటి పల్లి జేసీఎస్ కన్వీనర్ పాల కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

.. అధికారుల పాత్ర కీలకం

(మొదటి పేజీ తరువాయి) అత్యంత ముఖ్యమని... ఎన్నికల్లో పిఓలు, ఏపీఓల పాత్ర ఎంతో కీలకమన్నారు. శిక్షణలో అందించే ప్రతి అంశంపై పూర్తి స్పష్టతతో తెలుసుకొని ఉండాలన్నారు. ఏవైనా సందేహాలు ఉంటే శిక్షణలో మాస్టర్ ట్రైనర్ లను అడిగి సందేహ నివృత్తి చేసుకోవాలని చెప్పారు. సజావుగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని అధికారుల కు సూచించారు. ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా కేటాయించిన విధులను నిర్వర్తించాలని కలెక్టరు, జిల్లా ఎన్నికల అధికారి పేర్కొన్నారు. రాయచోటి శాసనసభ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో రంగస్వామి మాట్లాడుతూ... నియోజకవర్గానికి సంబంధించి కేటాయించబడిన పిఓ, ఏపిఓలు, సెక్టోరల్ అధికారులకు ఎన్నికల విధులపై రెండు రోజులు పాటు శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా నేడు మొదటి దశలో మొదటి బ్యాచ్ కు శిక్షణ ఇవ్వడం జరుగుతోందని, రేపు రెండవ బ్యాచ్ కు శిక్షణ ఇస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఓలు, ఏపీఓలు, సెక్టోరల్ అధికారులు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ కీర్తినార్జించిన చిత్రకారుడు లియోనార్డో

విశాలాంధ్ర-కడప వైవీయూ : చిత్రకారుడు వాస్తు శిల్పి, పరిశోధకులు, ప్రజ్ఞశాలి అయిన లియోనార్డో డావిన్సీ గీసిన చిత్రాలు ప్రపంచ ఖ్యాతి పొందాయని ప్రిన్సిపల్ ఆచార్య ఎస్ రఘునాథరెడ్డి అన్నారు. వైవియు లలిత కళల విభాగం ఆధ్వర్యంలో ప్రముఖ చిత్రకారుడు 'లియోనార్డో డావిన్సీ' జయంతి సందర్భంగా ప్రపంచ చిత్రకళ దినోత్సవం నిర్వహిం చారు. ఈ సందర్భంగా డావిన్సీ చిత్రపటానికి ప్రిన్సిపల్ ఆచార్య ఎస్ రఘునాథరెడ్డి పూలమాల వేసి మాట్లాడుతూ మనం ప్రస్తుతం చూస్తున్న మెడికల్ చార్ట్స్ విమాన నిర్మాణం ఆలోచన, విండ్ మిల్ వంటివి ఆనాడే డావెన్సీ తన స్కెచ్ తో ఆవిష్కరించాన్నారు. మోనాలిసా, లాస్ట్ సప్పర్ లాంటి అనేక చిత్రాలు ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేశాయన్నారు. వైవీయూ బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్ ఆచార్య వినోదిని మాట్లాడుతూ డావెన్సీ గీసిన లాస్ట్ సప్పర్ పెయింటింగ్ లో డావిన్సీ చూపించిన ఉద్వేగాలు ఎంతో ఆకర్షణీయంగా ఉంటాయని తెలిపా రు. ఆపెయింటింగ్ లోని అంశాలను విద్యార్థులకు పరిచయం చేశారు. లలితకళా విభాగాధిపతి డాక్టర్ .కోట మృత్యుంజ య రావు మాట్లాడుతూ డావెన్సీ ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన చిత్రకారుడని మానవ శరీర నిర్మాణ నానికి సంబంధించిన చిత్రాలు 15 వ శతాబ్దం లోనే అధ్యయనం చేశారని, తన చిత్రాలలో భావాలను చాలా చక్కగా చూపిస్తారని, ప్రతీ లలిత కళా విద్యార్థి లియోనార్డో ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఆచార్య ఎస్.రఘునాథ్ రెడ్డి లలితగల విభాగాధిపతి డాక్టర్ కోట మృత్యుంజయ రావు, డీన్ టి రామ ప్రసాద్ రెడ్డి డివైస్ చైర్మన్ వినోదిని లలిత కళా విభాగ అధ్యాపకులు సి హెచ్ వెంకటేష్, బి. చినరాయుడు, వాసవి, చంటి రెడ్డి శేఖర్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

తనయుని గెలుపు కోసం తండ్రి ప్రచారం

విశాలాంధ్ర – రామాపురం : తన కుమారుడు శ్రీకాంత్ రెడ్డిని గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే గడ్డి కోట మోహన్ రెడ్డి ప్రజలను అభ్యర్థిస్తూ ప్రచారం నిర్వహించారు. మండలంలోని గోపగుడిపల్లి పంచాయ తీలో సోమవారం శివాలయం పూజలు నిర్వహించి గోపగుడి పల్లి కస్పా గొల్లపల్లి అడపాల మాలపల్లి కాంపల్లి కాం పల్లి దళితవాడ గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. రాయచోటి నియోజకవర్గం అభివృద్ధి కోసం తన కుమారుడు శ్రీకాంత్ రెడ్డిని ఐదవ పర్యాయము గెలిపించాలని ఎంపీగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి నీ గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశాడు. పేద ప్రజల అభివృద్ధి కోసం రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డిని అత్యధిక స్థానాలతో గెలిపించాలని కోరారు. ఆయన వెంట మండల వైసీపీ కన్వీనర్ జనార్దన్ రెడ్డి జడ్పిటిసి మాసన వెంకటరమణ, విశ్వనాథ్ రెడ్డి ఎంపీటీసీలు సర్పంచులు కన్వీనర్లు పాల్గొన్నారు.

అభ్యర్థుల విజయానికి సహకరించండి

మద్దతు కూడగట్టే పనిలో రాజేష్- పలువురు కూటమి శ్రేణులతో యువనేత భేటీ

విశాలాంధ్ర- యర్రగుంట్ల: వచ్చే నెలలో జరగనున్న సార్వత్రిక ఎన్ని కల్లో కూటమి అభ్యర్థులైన చది పి రాళ్ల భూపేష్ రెడ్డి, చది పి రాళ్ల ఆదినారాయణ రెడ్డి ల విజయానికి సహకరించాలని కోరుతూ ఆది సోదరు డి కుమారుడు బీజేపీఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ చది పి రాళ్ల రాజేష్ రెడ్డి సోమవారం పలువురిని కలిశారు పురపాలక పరిధిలోని టిడిపి, జనసేన, వైసిపి అసమ్మతి శ్రేణులతో డాక్టర్ రాజేష్ భేటీ అయి సమాలోచనలు చేశారు ఈ సందర్భంగా ఎన్ని కల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై కూడా ఆయన వారితో చర్చించినట్లు సమాచారం డాక్టర్ రాజేష్ రెడ్డి పలువురు వైసిపి అసమ్మతి నేతలతో తోపాటు టిడిపి వర్గయులైన కే శ్రీనివాసులు రెడ్డి, ఎస్ జంగం రెడ్డి, కోడూరు శివ శంకర్ రెడ్డి, ఎలకల బైపి రెడ్డి, తుమ్మలపల్లి గంగాధర్ రెడ్డి, జువారి నరసింహారెడ్డి, ఎస్ గంగిరెడ్డి తుంగామోహన్ ఇంకొంతమందితో మాట్లాడారు.

ప్రజల ఆదరణతో కాంగ్రెస్ పార్టీ విజయం తథ్యం : తులసి రెడ్డి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని ప్రజలు రోజురోజుకు ఆదరించడం ఎక్కువైతుందని ఆ నమ్మకంతోనే బద్వేల్ నియోజకవర్గం లోని కాంగ్రెస్ అభ్యర్థి విజయజ్యోతి గెలుపు ఖాయం అని రాష్ట్ర పిసిసి చైర్మెన్ తులసి రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని అన్వర్ హాస్పిటల్ ఆవరణం లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు అందుబాటులో ఉండే 9 పథకాలు తీసుకురావడం జరుగుతుందని ఆయన అన్నారు. ఒకటి రాష్ట్రంలో రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని, పది సంవత్సరాలు ప్రత్యేక హోదా ఇస్తామని, మూడవది మహిళలకు వంట గ్యాస్ ధర 500 వరకు సిలిండర్ రేటు, నాలుగు ఐదు లక్షల రూపాయలతో ఇళ్లు అందిస్తామని, యువతి యువకులకు లక్షల 50 వేలు ఉద్యోగాలు, ప్రతి ఇంటిలో ఒకరు లేదా ఇద్దరుకి నాలుగు వేల రూపాయలు పింఛన్ అందిస్తామని , వికలాంగులకు ఇంటివద్దే పింఛన్ పంపిణీ చేస్తామని, కుటుంబానికి ఆసరాగా ప్రతి మహిళకు 8500 పెద్ద కొడుకుగా అందిస్తామన్నారు. కర్ణాటక రాష్ట్రంలో ఐదు పథకాలతో అధికారంలోకి రావడం జరిగిందనీ ఆరు పథకాలతో తెలంగాణలో రావడం జరిగిందనీ ఆంధ్రప్రదేశ్లో 9 పథకాలతో అధికారంలోకి రావడం ఖాయమని ఆయన అన్నారు. అనంతరం అభ్యర్థి విజయజ్యోతి మాట్లాడుతూ రాష్ట్రంలో కేంద్రంలో, కాంగ్రెస్ పార్టీ అవసరం చాలా ఉందని, బద్వేల్ నియోజకవర్గంలో తనకు, కడప షర్మిలకి ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ జిల్లా అధ్యక్షులు అన్వర్, సిపిఎం నాయకులు భైరవప్రసాద్, సీపీఐ నాయకులు, పిడుగు మస్తాన్, రవికుమార్, కేశవ వీరయ్య, కాంగ్రెస్ నాయకులు శామీర్ శ్రీను, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రెండవ రోజు అగ్నిమాపక వారోత్సవాలు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : అగ్నిమాపక వారోత్సవాల సందర్భముగా రెండవ రోజు సోమవారం పోరుమామిళ్ళ ఆర్.టి.సి. బస్టాండు నందు కేంద్రాధికారి యస్. నజీర్ అహ్మద్ వారి ఆధ్వర్యములో సిబ్బంది, వాహనంతో వెళ్ళి బస్ స్టేషన్లో వున్న ప్రజలకు, బస్టాండు నందు వున్న దుకాణ యజమానులకు, అంబేద్కర్ సర్కిల్ నందు ఉన్న ప్రజలకు, అంగడి యజమానులకు అగ్నిమాపక నిరోధక చర్యల గురించి తెలియజేసి కరపత్రాలను పంచిచా రు. ఈ సందర్భంగా వారు అగ్నిమాపక సిబ్బందితో విన్యాసాలు ప్రదర్శిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే 101కి సమాచారం తెలియజేయాలన్నారు.

నేడు వద్దిరాలకు టీడీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల రాక

విశాలాంధ్ర -మైలవరం : మండలంలోని వద్దిరాల గ్రామానికి టీడీపీ కడప పార్లమెంట్ అభ్యర్థి భూపేష్ రెడ్డి,జమ్మలమడుగు ఎన్డిఏ కూటమి అభ్యర్థి మాజీ మంత్రి ఆదినారాయణ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా వద్దిరాల మరియు ధన్నవాడగ్రామాలలో పర్యటించనున్నట్లు టీడీపీ నేతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చదిపిరాళ్ల గోవర్ధన్ రెడ్డి మరియు కూటమి నాయకులు పాల్గొంటారని తెలిపారు. కావున టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు పాల్గొని ప్రచారం కార్యక్రమం విజయవంతం చేయాలనీ కోరారు.

కూటమితోనే అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర – రైల్వేకోడూరు : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ప్రధాన ప్రతిపక్షం నాయకులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటైన కూటమితోనే అభివృద్ధి సాధ్యం అని టిడిపి మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి, శిరిష రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఓబుల వారిపల్లి మండలంలోని చిన్నఓరంపాడు, గొల్లపల్లి, నడింపల్లి, హరిజనవాడ తదితర గ్రామాలలో పూలవర్షం కురిపిస్తూ, బాణాసంచా పేల్చి డప్పులు వాయిస్తూ ఘన స్వాగతం పలికారు. టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి రథసారథి డైనమిక్ లీడర్ సౌమ్యుడు ముక్కా రూపానందరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ఆప్యాయంగా పలకరించి టిడిపి మేనిఫెస్టో కరపత్రాలను పంచిపెట్టి వారిలో చైతన్యం తీసుకువచ్చారు. ఎమ్మెల్యే అభ్యర్థి అరవ శ్రీధర్ గ్లాస్ గుర్తుపైన రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి కమలం గుర్తుపై ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించి ప్రగతికి బాటలు వేయాలని ఓటర్ల ను కోరారు. ప్రచారానికి అడుగడుగునా స్థానికులు బ్రహ్మరథం పట్టారు.ప్రచార కార్యక్రమం లో జనసేనపార్టీ అభ్యర్థి అరవ శ్రీధర్, టిడిపి నాయకులు పొన్నాటి వాసుదేవరెడ్డి, బత్తిన వేణుగోపాల్ రెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

రాజంపేటలో వైసీపి అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం చేసిన గల్ఫ్ ఎన్ఆర్ఐలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాజంపేట నియోజకవర్గం రాజం పేట మున్సిపాలిటీ రెండవ వార్డు ఈడిగ పాలెంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి పి. మిథున్ రెడ్డిని శాసనసభ అభ్యర్థి ఏ.అమర్నాధ్ రెడ్డి పార్టీ గుర్తు ఫ్యాన్ ఓటు వేయమని గల్ఫ్ కన్వీనర్ బీహెచ్ ఇలియాస్, వైఎస్సార్సీపీ మైనారిటీ సీనియర్ నాయకులు ఖాజా మొహిదీన్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేసిన గల్ఫ్ ఎన్ఆర్ఐలు. ఈ సందర్భంగా గల్ఫ్ కన్వీనర్ ఇలియాజ్ గల్ఫ్ కో కన్వీనర్ గోవిందు నాగరాజు మాట్లాడుతూ జగనన్న అధికారంలోకి వచ్చిన తర్వాత పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించడం జరిగిందని మరల కుల, మత, రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలంటే జగనన్న మరోసారి ముఖ్యమంత్రి కావలసిన అవసరం ఆవశ్యకత ఎంతైనా ఉందని జగన్మోహన్ రెడ్డికి ముఖ్యమంత్రి చేసుకోవాలంటే వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని అభ్యర్థించారు. జగన్మోహన్ రెడ్డి వస్తే మరల సంక్షేమ పథకాలు కొనసాగుతాయని గల్ఫ్ ప్రతినిధి నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, కువైట్ వైకాపా సలహాదారులు వి.పి. రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ యూ టర్న్ చంద్రబాబు వాలంటీర్లపై గతంలో వారిని మూటలు మోసే ఉద్యోగమని వాలంటీర్లు ఒంటరి మహిళల ఇంటికి పోయి అసభ్యంగా మాట్లాడుతున్నారని బురద చల్లడం విన్నాం ఎన్నికలు దగ్గర అయితేనే వాలంటీర్లకు 10 వేలు జీతం ఇస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని చంద్రబాబు మాటలు ఎవ్వరు నమ్మే పరిస్థితిలో లేరని తెలిపారు. ఖాజా మొహిదీన్ మాట్లాడుతూ మైనారిటీలకు మంచి జరిగిందంటే దివంగత ముఖ్యమంత్రి వై.యస్. రాజశేఖర్ రెడ్డి, వై.యస్. జగన్మోహన్ రెడ్డిఅని తెలుగుదేశం ముసుగులో ఉన్న కొందరు ముస్లిం సోదరులు మైనార్టీ ముస్లింలను తప్పు దావా పట్టిస్తున్నారని ముస్లిం సోదరులు అందరూ వై.యస్. జగన్ గారి పక్షాన ఉన్నారన్నారు. ఈ కార్యక్రమములో వైఎస్ఆర్సిపి సీనియర్ బీసీ నాయకులు గోవిందు బాల కృష్ణ , ముక్క సురేందర్ రెడ్డి, గౌస్ ఖాన్, ఎన్ గిరిధార్,రాజేంద్ర యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి ముమ్మరంగా ఇంటింటా ప్రచారం

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేల్ మున్సిపాలిటీ సురేంద్రనగర్‌లో ఇంటి ఇంటికి ప్రచారం మాజీ ఎమ్మెల్యే విజయమ బొజ్జ అరుణ్ణమ్మ కూటమి అభ్యర్ధి బజ్జ రోషన్న నువ్వు గుర్తుపై పార్లమెంట్ అభ్యర్థి సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ మునిసిపాలిటీ పార్టీ ప్రెసిడెంట్ వెంగళ్ రెడ్డి, మాజీ బద్వేల్ మండల అధ్యక్షులు ఉట్ల సరోజనమ్మ, ఉట్ల సుబ్బరామయ్య,వెంకట సుబ్బయ్య, సత్యబాబు ,రామయ్య, సింగెరయ్య లు పాల్గోన్నారు.

నేడు ఇండియా కూటమి ఆత్మీయ సమావేశాలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర -కమలాపురం : కమలాపురం అసెంబ్లీ నియోజకవర్గస్థాయి సిపిఐ సిపిఎం కాంగ్రెస్ సమన్వయ సమావేశం నేడు ఉదయం 10 గంటలకు కమలాపురంలో నిర్వహిస్తున్నట్లు కమలాపురం ఏరియా కార్యదర్శి పి.చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ సమావేశానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ జి.ఈశ్వరయ్య, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఎన్.తులసిరెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు డాక్టర్ శ్రీనివాసులు హాజరవుతున్నారు. సమావేశానికి జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు, ప్రజా సంఘాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, ఏరియా కార్యదర్శి సహాయ కార్యదర్శులు పాల్గొంటున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి జి. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే రాష్ట్ర అభివృద్ధి: ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర -మైలవరం : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యపడుతుందని జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం మండలంలోని వేపరాల గ్రామంలో బిసి నేత చంద్రమౌళి తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటింటికి తిరిగి మరో సారి ఎమ్మెల్యే గా గెలిపించాలని ఓటర్లను కోరారు.నియోజకవర్గం అభివృద్ధి కి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో మండల వైసీపీ నేతలు జగదీశ్వర్ రెడ్డి, మోహన్ రెడ్డి, వినయ్ కుమార్ రెడ్డి, మహేశ్వర రెడ్డి, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

రైల్వేకోడూరు నియోజకవర్గంలో వైసిపికి ఊహించని ఎదురుదెబ్బ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గంలో వైసిపికి ఊహించని ఏదురు దెబ్బ తగిలింది. మొన్న ఓబులవారిపల్లి, నిన్న చిట్వేల్ మండలం నేడు కోడూరు మండలంలో వైసిపి చెందిన నాయకులు, కార్యకర్తలు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి రథసారథి డైనమిక్ లీడర్ సౌమ్యుడు ముక్కా రూపానందరెడ్డి సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు.మాధవరంపోడు పంచాయితీ చెందిన ద్వితీయ శ్రేణి నాయకులు,మాజీ సర్పంచ్ కంచిరాజు రామరాజు, రామచంద్రారెడ్డి, నారాయణరాజు, శ్రీనివాస్ రాజు, కంపరాజు సుబ్రమణ్యంరాజు,దక్షిరాజుగంగరాజు,చంద్రశేఖర్‌రాజు, భూపతి రాజు,అంజి, రాఘవరెడ్డి తదితరులు సోమవారం రూపానందరెడ్డి సమక్షంలో వైసిపి నుండి టిడిపి లో చేరారు. టిడిపిలో చేరిన ద్వితీయ శ్రేణి నాయకులకు కార్యకర్తలకు టిడిపి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వైసిపి ని వదిలిపెట్టి టిడిపి కి జైకోట్టిన వారికి పార్టీలో తగిన ప్రాధాన్యత ఇస్తాం, జనసేన పార్టీ అభ్యర్థి అరవ శ్రీధర్ గ్లాస్ గుర్తుపైన రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి కమలం గుర్తుపై ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సంక్షేమ సారధి చంద్రబాబుకే పట్టం కట్టడానికి ప్రజలు ఓటర్లు ఆతృతతో ఎదురు చూస్తున్నారన్నారు. ముక్కా రూపానందరెడ్డి పట్టు వదలని విక్రమార్కుడు లా పట్టుబట్టి అనుకున్నది సాధిస్తూ వ్యూహాత్మకంగా ముందుకు దూసుకుపోతున్నారు. నియోజవర్గంలో రాజకీయ పట్టు సాదించడంలో రూపానందరెడ్డి ఊహించని విజయం సాధించారు.టిడిపికి పూర్వవైభవం తీసుకురావడానికి అహర్నిశలు శ్రమిస్తున్నారు. ఈశాన్య దిశలోని రాజు కుంట చింతలచేలిక రెండు ప్రాంతాలలోని ఆలయాలలో ప్రత్యేక పూజలు అభిషేకాలు చేసి శ్రీకారం చుట్టి విజయానికి నాంది పలికారు. రూపానందరెడ్డి ట్రెండ్‌తో వైసిపి కొట్టుకు పోవడం ఖాయం అని పార్టీలో చేరిన ద్వితీయ శ్రేణి నాయకులు కార్యకర్తలు పేర్కొన్నారు. రూపానందరెడ్డి రాజకీయం ఏవరికి అంతుపట్టడం లేదు. వైసిపి పై అసంతృప్తితో ఉన్న ద్వితీయ శ్రేణి నాయకులపై డేగ కన్ను వేశారు. ఈ కార్యక్రమంలో బత్తిన వేణుగోపాల్ రెడ్డి, పొన్నాటి వాసుదేవరెడ్డి, తిరుపతి శేఖర్, ముక్కారూపానందరెడ్డి అనుచరవర్గం, మాధవరంపోడు గ్రామస్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మీకు మంచి జరిగి ఉంటేనే ఆశీర్వదించండి..

కడప ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్.బి.అంజాద్ బాషా

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నియోజకవర్గం లోని 9వ డివిజన్ ఎన్జీవో కాలనీ గంగమ్మ గుడి నందు ఎన్నికల ప్రచారం మొదలు పెట్టిన అనంతరం ఆయన మాట్లాడుతూ మా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మంచి జరిగి ఉంటే ఓటెయ్యండి అని నినాదంతో ముందు కెళుతున్నామని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి ప్రవేశ పెట్టిన నవరత్నాలు ప్రతి కుటుంబంలో ఏదో ఒక రూపంలో లబ్ధి పొందుతున్నారని తెలిపారు. గడప గడపకు వెళ్లి వైస్సార్సీపీ పార్టీ జగనన్న చేసిన రాష్ట్ర అభివృద్ధిని ప్రజలకు వివరించి మళ్ళీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వేయించి వైస్సార్సీపీ ప్రభుత్వాన్ని ఆకాండ మెజారిటీతో గెలుపించాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలోసోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ పులి సునీల్ కుమార్, 9వ డివిజన్ ఇన్చార్జ్ కిరణ్, పవర్ అల్తాఫ్, దాసరి శివ, తోట కృష్ణ, స్వర్ణ లక్ష్మీనారాయణ,ఆడిటర్ తౌహిద్ ఖాన్, వైసిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఘనంగా ప్రజా దీవెన కార్యక్రమం



విశాలాంధ్ర - బద్వేల్ :ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి ఆధ్వర్యంలో గోపవరం మండలం బేతాయ పల్లె పంచాయతీ పిపి కుంట హరిజనవాడ టు లో గ్రామంలో నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణా రెడ్డి "ప్రజా దీవెన" కార్యక్రమం నిర్వహిస్తూ ప్రతి గడప గడపకూ వెళ్లి ప్రతి ఒక్కరిని మర్యాద పూర్వకంగా కలిసి వారి అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యే అభ్యర్ధురాలు సుధమ్మ ఎంపీ అభ్యర్థి అవినాష్ రెడ్డి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. జగనన్న ముఖ్యమంత్రి అయ్యాక మన ఇంటి దగ్గరకే సంక్షేమ పథకాలు అందేలా సచివాలయ, వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటుచేశారు. దీని వల్ల లంచాలకు తావు లేకుండా.. గంటల తరబడి కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా పోయింది. కానీ పెత్తందార్ల పక్షాన నిలిచే చంద్రబాబు అధికారంలోకి వస్తే ఈ రెండు వ్యవస్థలను రద్దు చేస్తారని తెలియజేస్తున్నాను. మీకు ఏ సమస్య వచ్చినా ఎప్పుడూ అండగా ఉండే నేను భవిష్యత్తులోనూ మరింత అండగా ఉంటానని హామీ ఇస్తున్నాను. ఈ కార్యక్రమంలో మల్లికార్జున్ రెడ్డి, మల్లంకొండ చైర్మన్ గోవిందరెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సిద్దు వెంకటసుబ్బారెడ్డి, సింగల్ విండో చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, గాజులపల్లి హరికృష్ణ రెడ్డి, సర్పంచ్ శ్రీనాథ్, యూత్ కార్యదర్శి నరసింహారెడ్డి, ఏపీఐఐసీ స్టేట్ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి, రవీంద్రారెడ్డి, చెంచి రెడ్డి, రవీంద్ర నాయుడు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామనవమికి ఏర్పాట్లు పూర్తి

విశాలాంధ్ర - చెన్నూరు : ఖాజీపేట మండల పరిధిలోని కూనవారిపల్లె పంచాయితీలో గల పిచ్చిపాటిపల్లి గ్రామంలో వెలసిన శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో శ్రీరామనవమి సందర్భంగా బుధవారం సీతా రాముల కళ్యాణోత్సవం, అన్నదాన కార్యక్రమంతో పాటు గ్రామోత్సవం తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామంలో గల శ్రీ కోదండరామస్వామి విగ్రహము ఏకశిలా విగ్రహం అని ఈ విగ్రహంలో సీతా,రామ లక్ష్మణ, భరత, శత్రుఘ్న,ఆంజనేయ స్వామి ప్రతిమలు ఏర్పాటు చేశారని ఈ విగ్రహం పట్టు వస్త్రాల అలంకరణతో స్వామివారిని దర్శిస్తే కనులు పండుగ ఉంటుందన్నారు. ఈ విగ్రహం జనమేజయుని కాలం నాటిదని గతంలో గ్రామంలోని పెద్దలు తెలిపారని ఇటువంటి విగ్రహం ఉమ్మడి రాష్ట్ర పరిధిలో ఎక్కడ ఉన్నట్లు సమాచారం లేదని పేర్కొన్నారు. శ్రీరామనవమి సందర్భంగా చేసే పూజా కార్యక్రమాలలో అన్నదానంలో భక్తులందరూ విరివిగా పాల్గొని స్వామివారి ఆశీస్సులు అందుకోవాలని గ్రామస్తులు కోరారు.

విద్యా ప్రదాతకు ఘన నివాళి



విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కందుల విద్యా సంస్థల అదినేత, మాజీ శాసనమండలి, శాసన సభ్యులు, పారిశ్రామికవేత్త స్వర్గీయ కందుల శివానంద రెడ్డి 75 వ జయంతిని కళాశాల కరస్పాండెంట్, ట్రెజరరీ కందుల రాజేశ్వరమ్మ, వైస్ ఛైర్మన్ కందుల మదన్ మోహన్ రెడ్డి ,మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని), కందుల కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు, బందువులు, కళాశాల బోదన, బోధనేతర సిబ్బంది కేఎస్ఎన్ఆర్ ఘాట్ వద్ద కందుల శివానంద రెడ్డి విగ్రహానికి పుష్పగుచ్చం ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) మాట్లాడుచూ రాయలసీమలోని పేద విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించాలని సమున్నత ఆశ యంతో మొట్ట మొదటి ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలను 1980లో స్థాపించి గత నాలుగున్నర దశాబ్దాలుగా వేలమంది విద్యార్థులకు విద్య, ఉపాధి అవకాశాలను కల్పించిన సంస్థ కే.ఎస్.ఆర్.ఎం కళాశాల అని కళాశాల అభ్యున్నతికి కందుల శివానంద రెడ్డి అహర్నిశలు కృషి చేశారని వారి అడుగు జాడల్లో నడుస్తూ సంస్థను మరింత ఉన్నత స్థితికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం కేక్ కటింగ్‌తో పాటు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో కే.ఎస్.ఆర్.ఎం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.ఎస్.ఎస్. మూర్తి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టి.నాగేశ్వర ప్రసాద్ , కేఎల్ఎం మహిళా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. ఎం.వి రత్నమ్మ , కేఓఆర్ఎం కళాశాల సెక్రటరీ మరియు ట్రెజరరీ లికిత రెడ్డి , అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ పి. ప్రేమ్ కుమార్, వివిధ విభాగాధి పతులు, డీన్లు,బోధన బోధనేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధి సంక్షేమానికి ఓటు వేసి గెలిపించండి

రాజంపేట వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి

విశాలాంధ్ర - సుండుపల్లె : రాష్టం శుబిక్షంగా ఉండాలంటే మళ్ళీ జగన న్నను ముఖ్యమంత్రిని చేసుకోవాలని రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం అందాలంటే జగన్మోహన్ రెడ్డి మళ్ళీ సీఎం అవ్వాలని రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అకేపాటి అమర్నాథ్ ొడ్డి పేర్కొన్నారు. రాజంపేట నియోజకవర్గ వైసీపీ నాయకులు యర్రపురెడ్డి అజయ్ రెడ్డితో పాటు వైసీపీ నాయకులు ఎన్నికల ప్రచారంలో భాగంగా తిమ్మ సముద్రం గ్రామ పంచాయితీలోని దిగువపల్లి, బింగువాండ్లపల్లి, తిమ్మస ముద్రం కస్బా, యల్లాయిపల్లి, శ్రీరామ నగర్ రెడింపల్లి, లగిశెట్టిపల్లి, వడ్డేపల్లి మాలపల్లి, కోడూరువాండ్లపల్లి, మాదిగపల్లి, మాదిగపల్లి, జీ.రెడ్డివారిపల్లి, గూగుట్టపల్లి, బడిసలవంక, బండకాడ ఈడిగపల్లి లలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహించారు. కార్యక్రమంలో మోహన్ రెడ్డి,రెడ్డి శేఖర్ రెడ్డి మాజీ జడ్పిటిసి హకీం, సుకూర్, శంకర్, మండల కన్వీనర్ రామస్వామి రెడ్డి, జడ్పీటీసీ ఇస్మాయిల్, యర్రపురెడ్డి అజంత రాణి,జిల్లా సంయుక్త కార్యదర్శి ఆరంరెడ్డి,రెహమాన్ ఖాన్, ఆయా గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీకి అంకితభావంతో పనిచేస్తాం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : తెలుగుదేశం పార్టీ కొరకు సైనికుడిలా పని చేస్తానని పొన్నోలు రాంప్రసాద్ రెడ్డి బుజ్జి పొన్నోలు సుమిత్ర రెడ్డిలు తెలిపారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నాపై ఉన్న నమ్మకంతో నాకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటీ లో రాష్ట్ర కార్యదర్శిగా పదవి ఇచ్చినటువంటి పార్టీ అధినేత జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు కి జాతీయ కార్యదర్శి నారా లోకేష్‌కి రాష్ట్ర పార్టీ అధ్యక్షులు అచ్చం నాయుడు కి తనకు పార్టీలో ఈ పదవి రావడానికినాకు సహకరించిన కడప జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు రెడ్డప్ప గారి శ్రీనివాస్ రెడ్డికి ఎమ్మెల్సీ రామ్ గోపాల్ రెడ్డి ,కినల్లారి కిషోర్‌రెడ్డికి కడప నియోజకవర్గ టిడిపి అభ్యరి మాధవి రెడ్డికి ఎమ్మెల్సీ రామచంద్రయ్య కి రాయలసీమ బీసీ విభాగ జోనల్ కోఆర్డినేటర్ ఎల్ఐసి నరసింహులుకి పోరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కడప పార్లమెంటు అధికార ప్రతినిధి చెన్నం శెట్టి మురళీకృష్ణకి కృష్ణారెడ్డికి మూడో డివిజన్ ఇంచార్జి వీరయ్యకి, కత్తి రవీంద్రకి పొన్నోలుసుబ్బిరెడ్డి కి కడప పార్లమెంట్ లోఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు తెలుగుదేశం కుటుంబ సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ తనపై ఉన్న నమ్మకంతో తనకు ఈ బాధ్యతను చెప్పిన బాధ్యతలు పార్టీకి నిరంతరము తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

దౌర్జన్యంగా మాట్లాడడం సరికాదు

వలిసగాండ్ల సుబ్బరాయుడు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఎన్నికల కోడ్ ఉల్లంగించారంటూ నేను చేసిన వ్యాఖ్యలను స్వీకరించకుండా నాపై ఫోన్ చేసి అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తి దమ్ము, ధైర్యం ఉంటే నేరుగా వచ్చి ఎదుర్కోవాలని వలిస గాండ్ల సుబ్బరాయుడు అన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నాకు ఫోన్ చేసి బూటు కాలితో తన్నుతా అనడం సరియైన సంస్కారం కాదన్నారు. కానీ ఫోన్ చేసి బెదిరిస్తే భయపడే వాళ్ళు ఎవరూ లేరని తిరగబడతామని అన్నారు. రాజకీయంగా ఎదుర్కోలేక వైసిపి నాయకులు వద్ద మెప్పు పొందేందుకు ఇలా మాట్లాడడం ఇది సరైన మార్గం కాదన్నారు. వారి దగ్గర ఏదైనా మెప్పు పొందాలంటే వారికి భజన చేసుకో అంతేకానీ నాలాంటి వాళ్ల ను బెదిరిస్తే భయపడే ప్రసక్తి లేదన్నారు.నేను ఉద్యమాల నుండి పోరాటాల నుండి ఎన్నో నేర్చుకున్నానని మీలాంటి వాళ్ళ ఫోన్ కాల్స్ కు భయపడేది లేదన్నారు. ఏదైనా ఉంటే ధైర్యంగా ముందుకు వచ్చి మాట్లాడి ఎదురుకోవాలని సవాల్ విసిరారు.

పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన కిషోర్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-గుర్రంకొండ: పట్టణం లోని బజారు వీధిలో తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని సోమ వారం టిడిపి పీలేరు నియోజకవర్గ అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యాలయం పట్టణంలో ప్రారంభించడం సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాషాద్ అహ్మద్ మాజీ ఎంపీటీసీ ఏ జాజ్ అహ్మద్, నక్క సతీష్, లక్క రమేష్, నక్కరాజు, ఎల్లుట్ల మురళి, జగదీష్ టిడిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ న్యాయ్ యాత్రను విజయవంతం చేయండి

నేడు పీలేరుకు వైఎస్ షర్మిల రాక -ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో న్యాయ్ యాత్ర పోస్టర్లు ఆవిష్కరణ

విశాలాంధ్ర-పీలేరు :-కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన న్యాయ్ యాత్రలో భాగంగా ఏప్రిల్ 16వ తేదీన షర్మిలరెడ్డి పీలేరుకు విచ్చేస్తున్న సందర్భంగా న్యాయ్ యాత్రకు సంబంధించి ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల అమృత్ తేజ ఆధ్వర్యంలో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అమృత్ తేజ మాట్లాడుతూ పీలేరు నియోజకవర్గంలోని ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి అభిమానులు పెద్ద ఎత్తున షర్మిలమ్మ యాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రధానంగా తొమ్మిది గ్యారెంటీలతో మేనిఫెస్టో రూపొందించడం జరిగింది తెలిపారు. మళ్లీ దేశంలో రాష్ట్రంలో ప్రజలకు సుపరిపాలన కాంగ్రెస్ పార్టీ సాధ్యమని తెలిపారు.అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా విద్యార్థులు యువకులు రైతులు మహిళలకు ఐదు న్యాయాలతో మేనిఫెస్టో రూపొందించడం జరిగింది తెలిపారు.అందులో ప్రధానంగా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే 30 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. కావున ప్రజలు, రైతులు, యువకులు విద్యార్థులు రాబోవు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని అదరించాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు సాయి సంపత్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి యూసఫ్ అలి, నాయకులు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోండి:డిఎస్పీ

విశాలాంధ్ర-పీలేరు: ప్రతి ఒక్కరూ నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నమయ్య జిల్లా రాయచోటి డిఎస్పి మహబూబ్ బాషా,పీలేరు అర్బన్ సీఐ మోహన్ రెడ్డి లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్ కార్యాలయంలో పీలేరు మండలానికి చెందిన తలపల, అగ్రహారం, కొండ్రెడ్డి గారి పల్లెలు గ్రామస్తులతో వారు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీలేరు మండలంలోని తలపల అగ్రహారం కొండ్రెడ్డి గారి పల్లెలు సమస్యాత్మక ప్రాంతాలుగా గుర్తించామని ఈ ప్రాంతాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని వారు స్పష్టం చేశారు.అవాంఛనీయ సంఘటనలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని తెలిపారు.

నల్లారి సోదరులు గెలుపేనా లక్ష్యం: నల్లారి రియాజ్

విశాలాంధ్ర-పీలేరు: నల్లారి సోదరులు గెలుపే తమ లక్ష్యమని నల్లారి రియాజ్ తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాటలాడుతు నల్లారి కుటుంబం అంటే తమకు ఎనలేని అభిమానమని, ఎందరికో నల్లారి కుటుంబం అండగా నిలబడి ఆదుకుందని తెలిపారు. రాజకీయ చరిత్ర కలిగిన నల్లారి కుటుంబం అని కొనియాడారు. మంచి మనసున్న మారాజులు ఏ సమస్య వచ్చినా పరిష్కరించే రాజకీయ చరిత్ర కలిగిన కుటుంబం నల్లారి కుటుంబం నల్లారి కుంటుంబాన్ని నమ్ముకున్న వ్యక్తిని కాబట్టే తనఇంటి పేరునే నల్లారి రియాజ్‌గా పేరు మార్చుకున్నానని తెలిపారు. జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో నల్లారి సోదరులను గెలిపించటమే తమ లక్ష్యం అని నల్లారి రియాజ్ పేర్కొన్నారు.

గాంధీపురంలో ఘనంగా అంబేడ్కర్ జయంతి

విశాలాంధ్ర-మదనపల్లి: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ 133 వ జయంతి ఉత్సవాల్లో భాగంగా, స్థానిక గాంధీపురం నందు భారతీయ అంబేడ్కర్ సేన (బాస్) ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఆదివారం అర్ధరాత్రి వరకూ ఈ వేడుకలు కొనసాగాయి. గాంధీపురం ప్రజలు అత్యంత ఉత్సాహంతో ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఈవేడుకలకు బాస్ వ్యవస్థాపకుడు పి.టి.యం. శివప్రసాద్ తోపాటు ప్రజాకవి పోతబోలు రెడ్డెప్ప, రిటైర్డ్ డిప్యూటీ జైలర్ బురుజు లక్ష్మీనారాయణ, బాస్ జిల్లా కన్వీనర్ ముత్యాల మోహన్, కోశాధికారి నీరుగట్టి రమణ, జిల్లా కార్యదర్శి తలారి కృష్ణ, దళిత ఉద్యోగులు పి. చిట్టిబాబు, అంజనప్ప, ప్రముఖ గాయకులు కె.వి. రత్నం, సొన్నికంటి రెడ్డెప్ప, సుభాషిణి, మల్లికార్జున తదితరులు హాజరై అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ప్రజాకవి పోతబోలు రెడ్డెప్ప మాట్లాడుతూ తుదిశ్వాస వరకూ దేశం కోసమే జీవించిన గొప్ప దేశభక్తుడు అంబేడ్కర్ అని కీర్తించారు. అనంతరం శివప్రసాద్ మాట్లాడుతూ అంబేడ్కర్ గొప్ప విప్లవ నాయకుడన్నారు. అంబేడ్కర్ పేరును, అయన బొమ్మను వాడుకొని పొట్ట పోసుకుంటున్న వాళ్లు ఒక్కరోజైనా అంబేడ్కర్ లాగా శీలవంతంగా జీవించి అయన మహానుభావుని ఋణం తీర్చుకోవాలని శివప్రసాద్ హితవు పలికారు. ఈకార్యక్రమంలో బాస్ నాయకులు మలారి గిరిబాబు, జి. గంగులప్ప, వై. గంగాధర్, వై. చిన్నా, యోగేంద్ర, క్రాంతి, సొన్నికంటి రెడ్డెప్ప, నర్సి, రెడ్డిప్రసాద్, స్వయంకృషి గంగాధర్, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మహిళలు మహాశక్తిగా ఎదగాలంటే

కూటమి పార్టీ అధికారంలోకి రావాలి:తనూజా రెడ్డి

విశాలాంధ్ర-పీలేరు: రాష్ట్రంలో జగన్ రెడ్డి ప్రభుత్వంలో మోసపోయిన మహిళలు ఆర్థికంగా ఎదగాలి,అన్నిరంగాల్లో ముందుకు కొనసాగాలంటే కూటమి పార్టీ గెలవాలి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్లే అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సతీమణి నల్లారి తనూజా రెడ్డి అన్నారు. ఆమె పీలేరు పట్టణంలోని అజంతా టాకీస్ రోడ్డు, ఆంజనేయ స్వామి గుడి వీధి,యర్రం రెడ్డి గుట్ట తదితర ప్రాంతాల్లో బాబు షూరిటీ-భవిషత్తు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొని కూటమి పార్టీల మేనిఫెస్టోలో ఉన్న సంక్షేమాలను వివరిస్తూ ఇంటింటా ప్రచారం చేపట్టారు. నిరుపేదలకు విద్య,ఉపాధి,ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ మరిన్ని సంక్షేమ పథకాలు అందిస్తూ అన్నివిధాలుగా అదుకొనిసంపన్నులు చేయడమే కూటమి పార్టీల అజెండా అన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ,జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

మండిపల్లి కుటుంబాన్ని ఆదరించండి

విశాలాంధ్ర-రాయచోటి: రాయచోటి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డిని అభిమానించి ఆదరించి అసెంబ్లీ ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాంప్రసాద్ రెడ్డి సతీమణి హరితమ్మ అక్కలు శ్రీలత శ్రీవిద్యలు ఓటర్లను అభ్యర్థించారు సోమవారం సంబేపల్లి మండలం ఎస్ సోమవరం గ్రామం దేవళం పేట, అగ్రహారం, అగ్రహారం హరిజనవాడలలో ఇంటింట ప్రచారం నిర్వహించారు. దేవళంపేటలోని శివాలయంలో పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గం లో మండిపల్లి కుటుంబీకులైన దివంగత మాజీ ఎమ్మెల్యేలు నాగిరెడ్డి, నారాయణరెడ్డి ఎనలేని సేవలు అందించారన్నారు. వారి వారసుడైన మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారని అసెంబ్లీ ఎన్నికలలో సైకిల్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో రాంప్రసాద్ రెడ్డిని గెలిపించాలన్నారు.(ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మల్లు నర్సారెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు చిన్న రెడ్డయ్య యాదవ్, సర్పంచ్ విశ్వనాథ నాయుడు, మాజీ సర్పంచులు నాగేశ్వర్ నాయుడు, ప్రభాకర్ నాయుడు ,టిడిపి నాయకులు వేణుగోపాల్ నాయుడు ,మల్లు విష్ణువర్ధన్ రెడ్డి ,గోపీనాథ్ రెడ్డి, కోటీశ్వర్ రెడ్డి ,నూరు ఎకరాల రంగారెడ్డి, ఖాదర్ బాషా, సుబ్బరాజు యాదవ్, భయ్యా రెడ్డి, శేఖర్ రెడ్డి, పొత్తూరి అశోక్ చౌదరి ,రాజశేఖర్ నాయుడు, రవి, సాయి ,రాహుల్ ,రంజిత్ పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

ద్వారకా నగర్, కాల్వకట్ట వీధుల్లో ఎమ్మెల్యే ప్రచారం

విశాలాంధ్ర -ప్రొద్దుటూరు: గోపవరం పంచాయతీ లోని ద్వారకా నగర్, కాల్వ కట్ట వీధిలలో సోమవారం ఉదయం 7:30గంటలకే ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఆయనకు గోపవరం గ్రామానికి చెందిన వైకాపా నాయకులు, కార్యకర్తలు ఘణంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి వెల్లి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన సంక్షేమ పథకాలతో పాటు, ప్రొద్దుటూరు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. తమ వైకాపా ప్రభుత్వం లో మీకు, మీ కుటుంబానికి మేలు జరిగి ఉంటేనే తమ ప్రభుత్వాన్ని ఆదరించాలని అన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సారథ్యంలో పట్టణాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్యేగా తనకు మరొక్క సారి, ఎంపీ అభ్యర్థిగా వైఎస్ అవినాష్ రెడ్డిని, ముఖ్య మంత్రిగా జగన్మోహన్ రెడ్డిని ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు దస్తగిరి రెడ్డి, ఓబయ్య, సర్పంచ్ మోష, మాజీ సర్పంచ్ దేవిప్రసాద్ రెడ్డి, స్థానిక నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, వార్డు మెంబర్ కేశవ, మేరి, ఆదినారాయణ రెడ్డి, మధు, వెంకటరాముడు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల కేంద్రమైన ముద్దనూరు ఎస్సీ కాలనీ, హరిజనవాడతో పాటు చెన్నారెడ్డిపల్లె, డీఎన్‌పల్లె, ఆర్టీపీపీ రోడ్డు తదితర ప్రాంతాలలో సోమవారం ఎన్డీఏ కూటమి పక్షాన జమ్మలమడుగు అసెంబ్లీ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ల ఆదినారాయణ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.సి.రాజేష్‌రెడ్డి శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కమలం గుర్తుపై ఓట్లు వేసి తనను, సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి ఎంపీ అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డిని గెలిపించాలని ఈ సందర్భంగా ఆదినారాయణరెడ్డి కోరారు. ఆయా ప్రాంతాల్లోని ప్రతి ఇంటి వద్దకు వెళ్లి కూటమి ప్రభుత్వ ఏర్పాటు ద్వారా చేకూరు ప్రయోజనాలను నాయకులు వివరించారు. ప్రస్తుత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రప్రజలు అన్ని విధాలుగా నష్టపోయారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకు లు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

వైసీపీతోనే సంక్షేమం సాధ్యం

విశాలాంధ్ర-లింగాల: వైసీపీతోనే సంక్షేమం సాధ్యమని డాక్టర్ అభిషేక్‌రెడ్డి అన్నారు. లింగాల మండలం కోమన్నూతల గ్రామంలో సోమవారం ఆయన ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల అసెంబ్లీ అభ్యర్థి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, కడప లోక్ సభ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డికి మీ అమూల్యమైన ఓటు వేసి ఘన విజయం సాధించేలా కృషి చేయాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తిచేశారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే ముఖ్యమంత్రి జగన్ నిరుపేద ప్రజలందరికీ తనమన బేదం చూడకుండా అందరికీ సంక్షేమ ఫలాలను అందించారన్నారు. అలాగే కరోనా వంటి విపత్కర పరిస్థితులు రెండేళ్లు ఎదురైనా కూడా సంక్షేమ పథకాలను ఆపకుండా పంపిణీ చేసిన ఘనత సీఎం జగన్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. మరోసారి వైసీపీ ప్రభుత్వా న్ని ఎన్నుకుంటే సంక్షేమ పథకాలన్నీ కొనసాగించడంతో పాటు రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తారన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

షర్మిల బస్సు యాత్రను జయప్రదం చేయండి

విశాలాంధ్ర -మదనపల్లి: నేడు మదనపల్లెలో జరిగే వైయస్ షర్మిల బస్సు యాత్రను విజయవంతం చేయాలని మదనపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లెల పవన్ కుమార్ రెడ్డి మరియు ఇండియా కూటమి నాయకులు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుశివారెడ్డి అన్నారు. సోమవారం మల్లెలు పవన్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన స్థానిక విలేకరుల సమావేశంలో వీరు మాట్లాడుతూ మంగళవారం జరిగే వైయస్ షర్మిల బస్సు యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మంగళవారం పీలేరు నియోజకవర్గం నుండి మదనపల్లి నియోజకవర్గంలో చేరుకుంటారని వాల్మీకిపురం, సిటీఎం , ఆరోగ్యవరం, మీదుగా ఎస్టేట్ నుండి ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ సర్కిల్ వద్ద కు మంగళవారం సాయంత్రం మూడు గంటలకు చేరుకుంటారని వారు తెలిపారు. అక్కడి నుండి సిటిఎం రోడ్, టౌన్ బ్యాంక్ సర్కిల్, నుండి బెంగళూరు బస్టాండ్ మీదుగా బస్సు యాత్ర నిర్వహించడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు ఇండియా కూటమి నాయకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివారెడ్డి మాట్లాడుతూ ఎన్డీఏకి ప్రత్యామ్నాయంగా 26 పార్టీలతో ఇండియా కోట ఏర్పడిందన్నారు. బిజెపి ప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా మూడు నల్ల చట్టాలు తీసుకువచ్చి రైతులకు తీవ్ర అన్యాయానికి ఒడిగట్టిందన్నారు. సిఏఏ ఎన్ఆర్సి బిల్లును తీసుకొచ్చిన బిజెపి పార్టీని ఓడించాలని పిలుపునిచ్చారు ఆంధ్ర ప్రదేశ్లో బిజెపికి అను కూలంగా టిడిపి వైఎస్ ఆర్ పార్టీలు వ్యవహ రిస్తున్న అన్నారు ఈ ఎన్డీఏ కూటమి పోటీ చేసే అభ్యర్థులను ఓడించాలని పిలుపునిచ్చారు .మదనపల్లి ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకోవడానికి సిపిఎం సిపిఐ ఆమ్ ఆద్మీ పార్టీల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లెలు పవన్ కుమార్ రెడ్డికి ఓట్లు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. సిపిఎం అన్నమయ్య జిల్లా కార్యదర్శి పి. శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రత్యేక హోదా ఇస్తామని చెప్పిన బిజెపి ప్రభుత్వాన్ని, వారికి కొమ్ముకాస్తున్న వైకాపా టిడిపిలకు ప్రజలు బుద్ధి చెప్పి రానున్న ఎన్నికలలో కూటమి అభ్యర్థులుగా ఉన్న వారిని గెలిపించి రాష్ట్ర మరియు దేశ భవిష్యత్తును కాపాడాలని పిలుపునిచ్చారు. ఇందుకు మదనపల్లి నియోజ కవర్గ అభ్యర్థిగా పోటీలో ఉన్న మల్లెల పవన్ కుమార్ రెడ్డికి ఓట్లు వేసి వేయించి గెలిపించాల పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మురళి ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాధవ్ ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు కృష్ణమూర్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్ రెడ్డి ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు

డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర-కొండాపురం: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వంలో అధికా రంలోకి వస్తేనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యం అవుతుందని కడప తెలుగుదేశం పార్టీ లోక్‌సభ అభ్యర్థి భూపేష్ రెడ్డి, బీజేపి నాయకుడు శివనారాయణ రెడ్డిలు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని టి.కోడూరు గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడు తూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందని కేవలం నవరత్నాల పేరుతో కొందరికే సంక్షేమ ఫథకాలు అందజేసి పన్నుల రూపంలో తిరిగి రాష్ట్ర ప్రజానీకాన్ని దోపిడి చేసిందని వివరించారు. ఈ ప్రభుత్వ అసమర్థత వల్ల సంకేపల్లి వద్ద పెన్నానదిపై బ్రిడ్జి నిర్మాణం ఆగిపోవడంతో ఈ 5సం వత్సరాల నుంచి ఈ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. అందరికి న్యాయం జరగాలంటే ఎంపీ అభ్యర్థిగా భూపేష్ రెడ్డికి సైకిల్ గుర్తుపై, ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆదినారాయణ రెడ్డికి కమలం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి, ఎంపీటీసీ రామ్‌రెడ్డి, సత్యనారా యణ రెడ్డి, సుధాకర్ రెడ్డి, శ్రీనివాసుల రెడ్డి, మాధవరెడ్డి, సుధాకర్ నాయుడు, రమణారెడ్డి, నరసింహారెడ్డి, గోరుశెట్టి బాబు, రాంప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన జగన్ రెడ్డి

విశాలాంధ్ర - రాజంపేట: మూడు తరాలకు సరిపడా అప్పు చేసి, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని బిజె పి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతు గుంట రమేష్ నాయుడు తెలిపారు. సోమవారం బిజెపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ దుర్మార్గపు జగన్ రెడ్డి ని గద్దె దించడానికి ఈ కూటమి ఏర్పడిందని, ఇది రాజకీయ ప్రయోజనాల కోసం ఏర్పడిన కూటమి కాదని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని, ఒక్కొక్క తలపై రూ రెండు లక్షల భారం మోపిందని, ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం చేసిన అప్పు 12.5 లక్షల కోట్లు ఉందని తెలిపారు. రాష్ట్ర సచివాలయాన్ని తాకట్టుపెట్టి రూ 350 కోట్ల అప్పు చేసిన ఘనత ఈ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. అనేక ప్రభుత్వ ఆస్తులను, వివిధ కార్పొరేషన్లు తాకట్టు పెట్టి అనేక రకాలైన అప్పులు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కిందని, ఆ చేసిన అప్పు ఎక్కడికి పోయిం దో తెలియడం లేదని, రాష్ట్ర అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా ఉందని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు అధ్వా నంగా ఉన్నాయని, మౌలిక సదుపాయాలు కల్పించడంలో పూర్తిగా విఫలమ య్యారని విమర్శించారు. తల లేని మొండెం వలే రాష్ట్రానికి రాజధాని లేకుండా పోయిందని ఆవేదన చెందారు. ఇటువంటి దుర్మార్గ పాలన సాగిస్తున్న జగన్మోహన్ రెడ్డిని ప్రజలందరూ ఏకమై ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని సాగనంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి పీ.మస్తానయ్య, ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి.హరి ప్రసాద్, బిజెపి పట్టణ అధ్యక్షులు ఏ.గుణవర్మ, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి పి.పాపయ్య, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.సూర్యచంద్ర, బిజెపి పార్లమెంటు నాయకులు తోట నగేష్, జయ చంద్రారెడ్డి, ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్యపై ముందస్తు చర్యలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎర్రగుంట్ల మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఉపాధ్యక్షులు మల్లు వెంకటమోహన్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సభాభవనంలో జరిగింది. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ప్రస్తుత వేసవిని దృష్టిలో ఉంచుకొని గ్రామీణ ప్రాంతాల్లో నీటి సమస్య ఉత్పన్నం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రెండవ ఉపాధ్యక్షులు పొన్నా శీను, ఎంపీడీవో జాషువ, ఈవోపీఆర్డీ రంతుల్లయ్య, ఆయా శాఖల అధికారులతో పాటు పలువురు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

బీటెక్ విద్యార్థిని అనుమానాస్పద మృతి

విశాలాంధ్ర-రాజంపేట : బోయినపల్లి లోని అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న రేణుక (18) అనే విద్యార్థిని సోమవారం హాస్టల్లో ఉరి వేసుకొని అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటన రాజంపేటలో కలకలం రేపింది. రేణుక మధ్యాహ్నం భోజనం తర్వాత తన గదిలోకి వెళ్లి తలుపు వేసుకుని ఉరి వేసుకుని మృతి చెందినట్లు ప్రాథమికంగా పోలీసులు నిర్ధారించారు. మృతురాలు సొంత ఊరు నంద్యాల. ఆమె తల్లి భాగ్యలక్ష్మి, తండ్రి ఆర్టీసీ డ్రైవర్ ప్రసాద్ రావు. రూరల్ పోలీసులు జరిగిన సంఘటనను తల్లిదండ్రులకు సమాచారం అందజేసి, వారు రాగానే పూర్తి వివరాలు తెలిసే అవకాశం ఉందని రూరల్ సీఐ మంజునాథ రెడ్డి తెలియజేశారు.

రాష్ట్రానికి ద్రోహి బీజేపీ: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: బిజెపి రాష్ట్రానికి నంబర్ 1 ద్రోహి అని, అటువంటి బిజెపి చేతిలో టిడిపి, వైకాపా, జనసేన పార్టీలు కీలు బొమ్మలు,కబాలీలుగా ,కట్లు బానిసలు గా మారడం శోచనీ యమని పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి విమర్శించారు. ఈ సంద ర్భం గా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక హోదా,ప్రత్యేక ప్యాకేజీ,పోలవరం,స్టీల్ ప్లాంట్, తదితర విషయాల్లో కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిందన్నారు. పౌరసత్వ సవరణ బిల్లు,రైతు వ్యతిరేక వ్యవసాయ బిల్లులు ఇలా బిజెపి పార్లమెంటులో ప్రవేశ పెట్టిన ప్రతి బిల్లుకు వైకాపా, టిడిపిలు మద్దతు ఇచ్చాయన్నారు. ఈ ఎన్నిక ల్లో కాంగ్రెస్ ను గెలిపించి బిజెపి, టిడిపి, వైకాపా, జనసేన పార్టీలను ఓడించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తులసిరెడ్డి వెల్లడించారు.